ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -154 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 25 మార్చి 2025

# తాగునీటి ఎద్దడి కనిపించకూడదు



## రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి లేకుండా ఏర్పాట్లు

**వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు**

**అడవుల్లో మంటలు వ్యాపించకుండా అప్రమత్తం**

**అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు ఆదేశం**

అమరావతి,మార్చి 24 ఆంధ్ర ప్రగతి : వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి లేకుండా మందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మరోవైపు, వేసవిలో తరచూ అడవుల్లో మంటలు వ్యాపించిన సందర్భాలు ఉన్న నేపథ్యంలో.. అడవుల్లో అగ్నిప్రమాదాలుపై అప్రమత్తంగా ఉండాలన్నారు.. డ్రోన్లతో పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఎండ తీవ్రతపై ఎప్పటికప్పుడు ప్రజలను అలర్ట్ చేయాలని అధికారులకు సూచించారు. రోజువారీగా నమోదవుతున్న ఉష్ణోగ్రతల సమాచారాన్ని మొబైల్ అలర్ట్స్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ మేరకు వేసవి ప్రణాళికపై డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, వైద్యారోగ్య శాఖల అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.. రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకూడదని స్పష్టం చేశారు.. ముందస్తు జాగ్రత్తలతో తీసుకోవడం ద్వారా వడదెబ్బ మరణాలు తగ్గించాలన్నారు.

## నేటినుంచి రెండురోజులు కలెక్టర్ల సదస్సు

2లో

**ప్రభుత్వం పథకాలు...వివిధ అంశాలపై చర్చ**

**-ప్రారంభ ఉపన్యాసం చేయనున్న సిఎం చంద్రబాబు**

# అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

## సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం



న్యూఢిల్లీ,మార్చి 24 ఆంధ్ర ప్రగతి :అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మను ఉంచుతూ..సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్లకట్టలు బయటపడిన వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారంనాడు కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలని అధికారికంగా సిఫారసు చేసింది. ఈ మేరకు సీజేఐ సంజయ్ ఖన్నా, న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, సూర్య కాంత్, ఓసీ ఓకాతో కూడిన కొలీజియం అధికారిక ప్రకటన జారీ చేసింది. మిగతాది 2లో...

# రూ.5,258.68 కోట్లతో టీటీడీ వార్షిక బడ్జెట్...

**హుండీ ద్వారా రూ.1,729 కోట్ల ఆదాయ అంచనా**

**ఉద్యోగుల జీతభత్యాలకు రూ.1,773.75 కోట్లు**

**స్విమ్స్ ఆసుపత్రికి రూ.120 కోట్లు కేటాయింపు**

**హిందూ ధర్మ ప్రచారానికి రూ.121.5 కోట్లు**



2లో

# ఉద్యోగుల బకాయిలు

## రూ. 6,200 కోట్లు విడుదల

**సంతోషం వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు**

అమరావతి,మార్చి 24 ఆంధ్ర ప్రగతి :ఏపీలోని ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేసింది. జీఎల్ఐ, జీపీఎఫ్ కు చెందిన రూ. 6,200 కోట్లను విడుదల చేసింది. ఈ నిధులు నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో జమ అవుతున్నాయి. రేపు లేదా ఎల్లుండి సాయంత్రానికి పూర్తి స్థాయిలో నిధులు విడుదల అవుతాయి. నిధుల విడుదలపై ఉద్యోగులు, ఎన్జీవో అసోసియేషన్ నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల క్రితం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నిధుల విడుదలకు సంబంధించి ఆర్థికశాఖకు ఆదేశాలు జారీ

# ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య

## జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రాహుల్

న్యూఢిల్లీ,మార్చి 24 ఆంధ్ర ప్రగతి : భారతీయ విద్యావ్యవస్థను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ నాశనం చేస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఎన్ఇపి 2020, యుజిసి ముసాయిదా నిబంధనలు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో చేపట్టిన నిరసనలో రాహుల్‌గాంధీ పాల్గన్నారు. విద్యార్థులనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడారు. మన విద్యావ్యవస్థ ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి వెళితే దేశం నాశనమౌతుందని, ఉపాధి అంతరించిపోతుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ నామినేట్ చేసిన అభ్యర్థులే ఇప్పుడు దేశమంతటా యూనివర్శిటీ-ల్లో వైస్ ఛాన్సలర్లుగా ఉన్నారని, ప్రస్తుతం రాష్ట్ర యూనివర్శిటీ-ల్లోనూ విసిలను ఆర్ఎస్ఎస్ నామినేట్ చేస్తోందని అన్నారు. మిగతా 2లో...



# కూటమి ప్రభుత్వం వస్తూనే బీమాను ఎత్తేసింది

**ఉచిత పంటల బీమాను రైతుల హక్కుగా అమలు చేశాం: జగన్**

**రైతు భరోసా నిధులూ ఇవ్వలేదని మాజీ సీఎం ఆరోపణ**

**సున్నా వడ్డీ రుణాలను ఎగ్గొట్టిందని మండిపడ్డ జగన్**



పులివెందుల మార్చి 24 ఆంధ్ర ప్రగతి : ఆంధ్రప్రదేశ్ లో అకాల వర్షం కారణంగా పులివెందుల నియోజకవర్గంలో పంట నష్టపోయిన అరటి రైతులను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సోమవారం పరామర్శించారు. ఉదయం వైఎస్సార్ జిల్లా తాతిరెడ్డిపల్లికి జగన్ చేరుకున్నారు. వర్షాలకు దెబ్బతిన్న పంటను పరిశీలించారు. రైతులతో మాట్లాడి నష్టం వివరాలను అడిగితెలుసుకున్నారు. మిగతాది 2లో...

# ఉత్తరాంధ్రకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ...

**మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఒప్పందం**

**ఏపీకి వస్తున్న ప్రముఖ విద్యా సంస్థ**

**ఏపీలో ఇంటర్నేషనల్ వర్సిటీ ఏర్పాటుకు ముందుకొచ్చిన జీఎన్ యూ**

**రూ.1300 కోట్ల పెట్టుబడి పెట్టనున్న అంతర్జాతీయ విద్యా సంస్థ**


2లో



# ఎంపిలకు భారీగా పెరిగిన వేతనాలు

**కనీసం నెలకు లక్ష పెంచిన కేంద్రం**

**ఎంపిల పెన్షన్ కూడా భారీగా పెంపు**



2లో

## అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

(మొదటి పేజీ తరువాయి)
దీనికి ముందు, జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ సోమవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది. ఈనెల 14న తుగ్లక్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చెలరేగడంతో పెద్దఎత్తున నోట్ల కట్టలు బయటపడటం సంచలన మైంది. అగ్నిప్రమాదం జరిగి సమయంలో వర్మ, ఆయన భార్య భోపాల్‌లో ఉన్నారు. అగ్నిప్రమాదం సందర్భంగా స్టోర్‌రూమ్‌లో కాలిన నోట్ల కట్టలు కనిపించిన వీడియోను ఢిల్లీ పోలీసు కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు. ఆయన ఈ వీడియోతో సహా తన నివేదికను సీజేఐ సంజీవ్ ఖన్నాను అందజేశారు. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ఈ సమాచారం ఉంచింది. ఈ మొత్తం వ్యవహారంపై విచారణకు మూడు రాష్ట్రాల న్యాయమూర్తులతో కమిటీ-ని సీజేఐ నియమించారు. కాగా, తనకు కానీ, తన కుటు-ంబ సభ్యులకు కానీ ఈ నోట్ల కట్టలతో ఎలాంటి సంబంధం లేదని, తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు జరిగిన కుట్ర ఇదని జస్టిస్ వర్మ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యూపీఐ, కార్డులతోనే జరిపానని, తన స్టోర్‌రూమ్‌ను కేవలం చెత్తను ఉంచేందుకే వాడతామని తెలిపారు.

## ఆర్‌ఎస్‌ఎస్ నీడలో దేశీయ విద్య

(మొదటి పేజీ తరువాయి)దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం ప్రధాని కుంభమేళా గురించి ప్రస్తావించారు, కానీ ఉపాధి గురించి మాత్రం మాట్లాడలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువతను నిరుద్యోగులుగా మార్చిందని మండిపడ్డారు. ఉపాధి గురించి మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని విద్యార్థులకు సూచించారు. దేశంలోని సంపదనంతా అంబానీ, అదానీలకు పంచిపెడుతోందని, అన్ని ప్రభుత్వ సంస్థలను ఆర్‌ఎస్‌ఎస్‌కు అప్పగించడం బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ మోడలన లక్ష్యమని అన్నారు. మనమందరం ఐక్యంగా వారిని తిప్పికొట్టాలని అన్నారు.

## తాగునీటి ఎద్దడి కనిపించకూడదు

(మొదటి పేజీ తరువాయి)
తీవ్ర వడగాలులు వీచే అవకాశమున్న ప్రాంతాల్లో మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని.. ఎప్పటికప్పుడు డ్రోన్లతో పరిస్థితిని పర్యవేక్షించాలని సీఎం సూచించారు. పశువుల కోసం గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం జరగాలని ఆదేశించారు.. ఇక, ఎండల తీవ్రత దృష్ట్యా.. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని స్పష్టం చేశారు.. ఎండ వేడిమికి విద్యార్థుల్లో డీహైడ్రేషన్ ముప్పును నివారించేందుకు వీలుగా స్కూళ్లలో వాటర్ బెల్ మోగించాలని తెలిపారు.

## రూ.5,258.68 కోట్లతో టీటీడీ వార్షిక బడ్జెట్...

తిరుమల మార్చి 24 ఆంధ్ర ప్రగతి :
తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) 2025-26 సంవత్సరానికి గాను రూ.5,258.68 కోట్ల వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు ఆదేశాల మేరకు అధికారులు వ్యయాలను క్రమబద్ధీకరించి, భక్తులకు మరింత మేలు జరిగేలా, హిందూ ధర్మ వ్యాప్తికి తోడ్పడేలా ఈ బడ్జెట్‌ను రూపొందించారు. గత బడ్జెట్‌తో పోలిస్తే ఇది రూ.78.83 కోట్లు అధికం. కొంతమేర కేటాయింపులను తగ్గించారు.
ఈ బడ్జెట్‌లో వివిధ మార్గాల ద్వారా వచ్చే ఆదాయాన్ని అంచనా వేశారు. హుండీ కానుకల ద్వారా రూ.1,729 కోట్లు, బ్యాంకు డిపాజిట్లపై వడ్డీ ద్వారా రూ.1,310 కోట్లు, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.600 కోట్లు, దర్శనం టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.310 కోట్లు, ఆర్జిత సేవల టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.130 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేశారు. గదులు, కళ్యాణమండపాల అద్దెల ద్వారా రూ.157 కోట్లు, తలనీలాల విక్రయం ద్వారా రూ.176.5 కోట్లు ఆదాయం సమకూరనుంది.కేటాయింపుల విషయానికి వస్తే, ఉద్యోగుల జీతభత్యాల కోసం రూ.1,773.75 కోట్లు, ముడి సరుకుల కొనుగోలుకు రూ.768.5 కోట్లు, కార్పస్, బ్యాంక్ డిపాజిట్లకు రూ.800 కోట్లు కేటాయించారు. ఇంజనీరింగ్ పనుల కోసం రూ.350 కోట్లు, గరుడ వారధి పనులకు రూ.28 కోట్లు, స్విమ్స్ ఆసుపత్రికి రూ.120 కోట్లు కేటాయించారు. ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సర్వీస్‌కు రూ.80 కోట్లు, ఇతర సంస్థల గ్రాంట్లకు రూ.130 కోట్లు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రాజెక్టులు మరియు అనుబంధ ప్రాజెక్టులకు రూ.121.5 కోట్లు కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం కింద రూ.50 కోట్లు, టీటీడీ విద్యాసంస్థలు, ఇతర యూనివర్సిటీల గ్రాంట్లకు రూ.189 కోట్లు కేటాయించారు. ఆరోగ్యం, పారిశుద్ధ్యం కోసం రూ.203 కోట్లు, నిఘా, భద్రతా విభాగానికి రూ.191 కోట్లు కేటాయించారు. టీటీడీ వైద్యశాలలకు రూ.41 కోట్లు, స్విమ్స్ గ్రాంట్స్ కు రూ.60 కోట్లు, బర్డ్, ప్రాణదాన ట్రస్ట్ లకు రూ.55 కోట్లు కేటాయించారు.

## క్యాన్సర్ విజృంభణపై ప్రభుత్వం అప్రమత్తం

### టెస్టులు నిర్వహించాలని ఆదేశంమంత్రి సత్యకుమార్ సమీక్ష

అమరావతి,మార్చి 24 ఆంధ్ర ప్రగతి : గతకొద్ది రోజులుగా ఆంధ్రప్రదేశ్ లోని బలభద్రపురం గ్రామం హాట్ టాపిక్ గా మారింది. పదుల సంఖ్యంలో అక్కడి ప్రజలు క్యాన్సర్ భారిన పడడంతో తీవ్రకలకలం రేగింది. అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం ఇంటింటి సర్వే చేస్తూ వైద్య సేవలను యుద్ధప్రాతిపదికన ప్రారంభించింది. తాజాగా వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కీలక విషయాలు వెల్లడించారు. రాష్ట్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు కొంత కాలంగా జరుతున్నాయన్నారు. ఇప్పటికే నాలుగు లక్షల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు.అనపర్తి ఎమ్మెల్యే బలభద్రపురం క్యాన్సర్ బాధితులకు సంబంధించి ప్రస్తావించారు. 30కి పైగా టీంలను బలభద్రపురం పంపడం జరిగిందని అన్నారు. గత మూడేళ్ళలో బలభద్రపురంలో క్యాన్సర్ కారణంగా 19 మంది మరణించారు. ఇప్పుడు 32 సస్పెక్టడ్ క్యాన్సర్ కేస్ లు ఉన్నాయి. దేశంలో 14 లక్షలకు పైగా క్యాన్సర్ కేస్ లు ఉన్నాయి.. ఏపీ లో 73 వేల క్యాన్సర్ కేస్ లు నమోదు అయ్యాయని తెలిపారు. ?పది వేల జనాభా ఉన్న గ్రామంలో 16 క్యాన్సర్ కేసులు ఆవరేజ్ న ఉండాలి. కానీ బలభద్రపురంలో అసాధారణ పరిస్థితి లేదు. క్యాన్సర్ పై ఎప్పటికప్పుడు అవగాహనా కార్యక్రమాలు కల్పిస్తున్నాం. పి హెచ్ సి లో మెడికల్ ఆఫీసర్ లకు ట్రైననింగ్ ఇచ్చాము. మెడికల్ ఆఫీసర్ లు గుర్తించిన తర్వాత మళ్ళీ క్యాన్సర్ పరీక్షలు ఉంటాయి. ఆ తర్వాత తగిన చికిత్స ఉంటుంది.. ప్రాథమిక దశలో గుర్తిస్తే సరైన చికిత్స అందుతుందని తెలిపారు.

## ఎంపిలకు భారీగా పెరిగిన వేతనాలు

### కనీసం నెలకు లక్ష పెంచిన కేంద్రం -ఎంపిల పెన్షన్ కూడా భారీగా పెంపు

న్యూఢిల్లీ,,మార్చి 24 ఆంధ్ర ప్రగతి :పార్లమెంటు సభ్యుల వేతనాలను భారీగా పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే రోజువారీ భత్యాలను, ఎంపిల పెన్షన్లు కూడా భారీగానే పెంచారు. ఈ మేరకు నోటిపికేసన్ విడుదలయ్యింది. ఇప్పటికే ఎంపిల జీతభత్యాలపై విమర్శలు వస్తున్నా మరోమారు జీతాలను పెంచడం విశేషం. ద్రవ్యోల్బణ సూచీ ఆధారంగా ఎంపీల జీతాన్ని దాదాపు 24శాతం మేర పెంచారు. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే ప్రతి నెలా అందే వేతనాలు, పెన్షన్లును కూడా కేంద్రం పెంచింది. దీంతో ఒక్కో ఎంపీ వేతనం నెలకు రూ.లక్ష నుంచి రూ.1.24లక్షలకు పెరగనుంది. సిట్టింగ్ సభ్యుల రోజువారీ భత్యాన్ని రూ.2వేల నుంచి 2,500కు పెంచుతున్నట్లు అందులో పేర్కొంది. మాజీ పార్లమెంటు- సభ్యులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను రూ.25వేల నుంచి రూ.31వేలకు పెంచుతున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించింది. పెంచిన ఈ వేతనాలను 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తింపజేస్తున్నట్లు తెలిపింది. పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకని ఈ పెంపును వర్తింప చేశారు. దీంతో ఖజానాపై భారీగానే భారం పడనుంది.

# నేటినుంచి రెండురోజులు కలెక్టర్ల సదస్సు

### ప్రభుత్వం పథకాలు...వివిధ అంశాలపై చర్చ -ప్రారంభ ఉపన్యాసం చేయనున్న సిఎం చంద్రబాబు




అమరావతి,మార్చి 24 ఆంధ్ర ప్రగతి :
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు చేరవేసేందుకు మరింత పకడ్బందీగా ముందుకు తీసుకుని వెళ్లాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ క్రమంలో రెండురోజుల పాటు అమరావతిలో కలెక్టర్ల సదస్సు నిర్వహించనుంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల సదస్సు నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం భావించింది.. దీనిలో భాగంగా ఇప్పటికే కుటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక రెండు సార్లు కలెక్టర్ల సదస్సు నిర్వహించిన ప్రభుత్వం.. రెండు రోజులు పాటు మరోసారి సదస్సు నిర్వహిస్తోంది.. వచ్చే ఏడాది నాటికి 15 శాతం వృద్ధి సాధనే లక్ష్యంగా మంగళ, బుధవారాల్లో రెండు రోజుల పాటుకలెక్టర్ల సదస్సు నిర్వహించనుంది. ఇందులో వివిధ పథకాల అమలు, శాంతిభద్రతలు, వేసవి తాగునీటి సమస్య మొదలు అనేక అంశాలను చర్చించనున్నారు. సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ సదస్సు జరగనుంది.. గతానికి భిన్నంగా కలెక్టర్ల సదస్సు నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే వేసవి కాలంలో తాగునీటి సమస్య, పశుగ్రాసం, పశువులకు తాగునీటి లభ్యత, సీజనల్ వ్యాధుల నివారణ, ఉపాధి హామీ పథకం పనులు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. పి.ఫోర్ కార్యక్రమంపై ప్రత్యేక చర్చ జరగనుంది.. రాష్ట్రంలో రాబోయే ఆరు నెలల్లో తీసుకోవాల్సిన చర్యలు.. పాలనలో మార్పులు.. పీ 4 సంక్షేమ పథకాలు ప్రధాన అజెండాగా రెండు రోజుల పాటు- కలెక్టర్ల సమావేశం జరగనుంది. పీఎం సూర్య ఘర్ పేరుతో ప్రతి నియోజకవర్గంలో 10 వేల ఇళ్లపై రూఫ్ టాఫ్ లు ఏర్పాటు- చేయడంపై కూడా ప్రభుత్వం ఈ సదస్సులో ఫోకస్ పెట్టింది.. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు కార్యాచరణ పై నివేదికలు సిద్ధం అయ్యాయి.15 శాతం వృద్ధే లక్ష్యంగా రానున్న ఏడాది కాలానికి రాష్ట్రంలోని 26 జిల్లాల కార్యాచరణ ప్రణాళికలను రెండు రోజుల పాటు- అమరావతిలో జరిగే కలెక్టర్ల సమావేశంలో ఆవిష్కరించనున్నారు.. రెండు రోజుల ఈ సమావేశంలో మొదటి రోజు 9,రెండో రోజు 17 జిల్లాల కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తారు.. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రజెం-టె-షన్ ఇవ్వనున్నారు.. ప్రతి జిల్లాకు 20 నిమిషాలు కేటాయించారు.. ఇందులో 10 నిమిషాలు కార్యాచరణ ప్రెజెంటేషన్, ఐదు నిమిషాలు సమస్యల వివరణ, ఇంకో ఐదు నిమిషాలు వాటిపై చర్చించనున్నారు.. తమ జిల్లాల్లో వివిధ సమస్యలను కలెక్టర్లు ప్రభుత్వ దృష్టికి తీసుకురానున్నారు. మొదటి రోజు భూముల వ్యవహారాలు, భూ సర్వేపై సీపీఎల్‌ఏ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. ఇప్పటికే రాష్ట్రంలో గత 5ఏళ్ల అనేక అక్రమాలు జరిగాయని భావించిన ప్రభుత్వం.. భూ అక్రమాలు చోటు- చేసుకున్న జిల్లాలలో జిల్లా ఇంచార్జ్ మంత్రులు నుండి నివేదికలను గత సమావేశంలో కోరారు.. ఈ సమావేశంలో వాటిపైన చర్చించనున్నారు.. వీటితో పాటు- నగర వనాలు, పచ్చదనం, ఎకో టూరిజంవంటి అంశాలపై అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. సంక్షేమ పథకాల అమలుపై ఆయా శాఖల కార్యదర్శుల ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. పీ4 కార్యక్రమంపై ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి వివరించనున్నారు..ఇక, వేసవి కాలంలో తాగునీటి సమస్య, పశుగ్రాసం, పశువులకు తాగునీటి లభ్యత, సీజనల్ వ్యాధుల నివారణ, ఉపాధి హామీ పథకం పనులు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. మరోవైపు, సీఎం చంద్రబాబు కీలకంగా భావిస్తున్న పీఎం. సూర్య ఘర్ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో పది వేల రూఫ్-టాప్ సోలార్ ప్యానళ్ల ఏర్పాటు- ప్రణాళిక పై ఇంధన శాఖను కూడా నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికే విజయానంద్ ప్రజెంటేషణ్ ఇవ్వనున్నారు. తన తొమ్మిది నెలల పరిపాలన తీరుతెన్నులపై ప్రజాభిప్రాయాన్ని ఈ సమావేశంలో ముఖ్యమంత్రి వివరించనున్నారు. రెండో రోజు సాయంత్రం 5 గంటల తరువాత గంట సేపు శాంతిభద్రతల పై చర్చించనున్నారు. సీఎం ముగింపు ఉపన్యాసం చేయనున్నారు.. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వం సీరియస్ గా దృష్టి పెడుతోంది.. గంజాయి.. మాదక ద్రవ్యాలు.. డ్రగ్స్ ఇలాంటి వాటి విషయంలో సీరియస్ యాక్షన్ ఉండాలని ఎస్పీలకి సీఎం దిశా నిర్దేశర చేయనున్నారు...

# ఉత్తరాంధ్రకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ...

**మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఒప్పందం**
**ఏపీకి వస్తున్న ప్రముఖ విద్యా సంస్థ**
**ఏపీలో ఇంటర్నేషనల్ వర్సిటీ ఏర్పాటుకు ముందుకొచ్చిన జీఎన్ యూ**
**రూ.1300 కోట్ల పెట్టుబడి పెట్టనున్న అంతర్జాతీయ విద్యా సంస్థ**




అమరావతి,మార్చి 24 ఆంధ్ర ప్రగతి :
రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఉత్తరాంధ్రలో ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఏర్పాటుకు జార్జియా నేషనల్ యూనివర్సిటీ (%+చీఖ%) ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ %SEU (GNU%)తో అవగాహన ఒప్పందం కుదిరింది. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో జీఎన్ యూ, ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం ఉత్తరాంధ్రలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ స్థాపించడానికి %GNU% సుమారు రూ.1,300 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ ఒప్పందంతో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందడంతోపాటు 500 మందికి ఉపాధి లభిస్తుంది. అంతర్జాతీయ విశ్వవిద్యాలయ స్థాపనకు మద్దతుగా పెట్టుబడి, సాంకేతికత, ప్రణాళిక రూపకల్పన, ఎక్విప్ మెంట్ లలో %GNU% బలాలను ఉపయోగించుకోవడం ఈ సహకారం లక్ష్యం. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... జార్జియన్ నేషనల్ యూనివర్సిటీతో ఈ ఒప్పందం మన విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడంతోపాటు ఏపీ విద్యారంగాన్ని ప్రపంచపటంలో నిలిపేందుకు దోహదపడుతుందని అన్నారు. ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు అందుతాయని తెలిపారు. ఏపీ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దాలన్న మా ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతకు ఈ ఒప్పందం నిదర్శనమని అన్నారు.
2002లో స్థాపించబడిన జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ %SEU% జార్జియాలో అతిపెద్ద యూనివర్సిటీగా అవతరించడమేగాక, అంతర్జాతీయంగా పేరెన్నికగన్న డైనమిక్ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా ఉంది. 1,100 మందికి పైగా నైపుణ్యం కలిగిన అధ్యాపక సిబ్బందిని కలిగి ఉన్న ఈ యూనివర్సిటీలో విద్యనభ్యసించిన సుమారు 52,500 మంది పూర్వవిద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా వివిధరంగాల్లో స్థిరపడ్డారు. జీఎన్ యూ ప్రపంచవ్యాప్తంగా పేరొందిన 4 ఇంటర్నేషనల్ అక్రిడిటేడెట్ ఫ్యాకల్టీ ప్రోగ్రామ్స్ తోపాటు పలు అగ్రశ్రేణి గ్లోబల్ కంపెనీల కొలాబరేషన్ కలిగి ఉంది. ఫండింగ్ తో కూడిన ఇంటర్నేషనల్ ఎక్స్చేంజి ప్రోగ్రామ్ లను కూడా నిర్వహిస్తుంది.
ఈ కార్యక్రమంలో జీఎన్ యూ వ్యవస్థాపకుడు, రెక్టార్ డాక్టర్ గియా కావ్టెలిష్విలి, విద్యావ్యవహారాల వైస్ రెక్టార్ ప్రొఫెసర్ జార్జ్ గవ్తాడ్జే, అడ్మినిస్ట్రేటివ్ ఎఫైర్స్ వైస్ రెక్టార్ డాక్టర్ గొడెర్జి బుచాష్విలి, ఫైనాన్స్ అండ్ రిసోర్సెస్ వైస్ రెక్టార్ లెవాన్ కలందరిష్విలి, ఇండియా ఆపరేషన్స్ అండ్ అడ్మిషన్స్ డైరక్టర్ జొన్నలగడ్డ వివేకానంద మూర్తి, ఆత్మీయ ఎడ్యుకేషన్ ఫౌండర్, చైర్మన్ హష్మిక్ వాఘేలా, సిఇఓ చిరాగ్ వాఘేలా, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీ కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ భరత్ గుప్తా, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం వస్తూనే బీమాను ఎత్తేసింది



(మొదటి పేజీ తరువాయి)
అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో పంట బీమాను రైతుల హక్కుగా అమలుచేశామని చెప్పారు. రైతు భరోసా నిధులు క్రమం తప్పకుండా అందించామని గుర్తుచేశారు.
కూటమి ప్రభుత్వం వచ్చాక పంట బీమాకు మంగళం పాడారని విమర్శించారు. గత ఏడాదికి చెందిన రైతు భరోసా నిధులను విడుదల చేయకుండా ఆపేసిందని మండిపడ్డారు. రైతు భరోసా కాదు తాము అధికారంలోకి వచ్చాక రైతుకు రూ.26 వేలు అందిస్తామని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు 26 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. 'కళ్లు మూసుకుంటే ఏడాది గడిచిపోయింది. మళ్లీ కళ్లుమూసుకుని తెరిస్తే మూడేళ్లు గడిచిపోతాయి. రైతు సోదరులకు ఒకటే చెబుతున్నా.. మూడేళ్లు ఓపిక పడితే వచ్చేది మన ప్రభుత్వమే. అధికారంలోకి వచ్చాక ఇప్పుడు నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటాం.
ఇప్పుడు పెండింగ్ లో పెట్టిన నిధులను విడుదల చేస్తాం. ఇన్ పుట్ సబ్సిడీతో పాటు పంట బీమా, రైతు భరోసా నిధులు అందజేస్తాం' అని జగన్ చెప్పారు. ప్రస్తుతం వైసీపీ ప్రతిపక్షంలో ఉందని గుర్తుచేస్తూ.. అయినప్పటికీ పార్టీ తరఫున రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపడతామని వివరించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు పంట బీమా డబ్బులు అందించేలా చూస్తామన్నారు. అదేవిధంగా, వైసీపీ తరఫున కూడా ఎంతోకొంత సాయం అందించే ప్రయత్నం చేస్తామని మాజీ సీఎం జగన్ రైతులకు హామీ ఇచ్చారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 25 మార్చి 2025

## చివరి ఆయకట్టు వరకు
# రైతులకు నీరందించాలి.
### ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 24:
ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ కేసీ కెనాల్ అనేది చాలా ముఖ్యమైన ప్రాజెక్టు అని కర్నూలు కడప రైతులకు ముఖ్యంగా నంద్యాల జిల్లా రైతులు సాగు నీరు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారు సీఎం చంద్రబాబు నాయుడు గారు కూడా రైతులెవరు నీరు అందక ఇబ్బంది పడకూడదని చెప్పడం జరిగింది. అధికారులకు మేము ఒకటే చెబుతున్నాము చివరి ఆయకట్టు వరకు మీరు రైతులకు నీరు అందించాలంటే కింది నుంచి గేజ్ మైంటైన్ చేస్తూ నీరు పైవరకు తీసుకెళ్తే అప్పుడు 90% రైతులు చాలా సంతోషపడతారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. చివరి ఆయకట్టు వరకు వచ్చే సరికి ఆళ్లగడ్డకు నీరు అందడం లేదు ఎక్కువగా ఆళ్లగడ్డ రైతులు కేసీ కెనాల్ నమ్ముకొని లక్ష ఎకరాలు ఉంది ఈ విషయంపై అసెంబ్లీలో కూడా నేను మాట్లాడడం జరిగింది అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న కూడా రైతుల కోసం మేము పోరాడుతూనే ఉన్నాం.రైతులకు నీరు అందించ లేక నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులందరూ వేరే ఉద్యోగాలు చూసుకోమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.పోన్నాపురం కేసీ కెనాల్ దగ్గర నీటి నిలువ ఐదు అడుగులు ఉండాలి ఇప్పుడు కేవలం మూడు అడుగులు మాత్రమే ఉంది కచ్చితంగా ఆళ్లగడ్డకు నీరు అందాలంటే ఇక్కడ ఐదు అడుగులు ఉండాలి మంత్రిగారు అధికారులకు ఆదేశం ఇవ్వడం జరిగింది పొన్నాపురం దగ్గర ఐదు అడుగుల నీటిమట్టం తెప్పించుకొని ఆళ్లగడ్డ రైతులకు నీరు అందాలని, ప్రతిపక్ష నాయకులు ఏమైనా అంటే ప్రెస్ మీట్ లు పెట్టి మా గురించి మాట్లాడతారు తప్ప రైతులకు నీరు అందడం లేదని ఏరోజైనా అధికారులను ప్రశ్నించారా అంటూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అడిగారు..

## ఏపీలో మరో నాలుగు రోజుల పాటు వడగళ్ల వాన

మార్చి 24 ఆంధ్ర ప్రగతి :
ఏపీలో పలు జిల్లాల్లో కురిసిన అకాల వర్షాలతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో, చేతికి అందివచ్చిన పంట నాశనం కావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, మరో నాలుగు రోజుల పాటు ఇదే పరిస్థితి ఉండే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. మరో నాలుగు రోజుల పాటు అకాల వర్షాలు కురుస్తాయని, వడగళ్ల వాన కురుస్తుందని, ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. క్యుములోనింబస్ మేఘాల కారణంగా పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెప్పింది. దీనికి తోడు విదర్భ నుంచి తమిళనాడు వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని... సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఆవర్తనం కొనసాగుతోందని వెల్లడించింది. పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్న తరుణంలో... వర్షాలు కురిసే సమయంలో చెట్లకు దూరంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు.

# 27 న విజయవాడలో రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఇఫ్తార్.

**-రాష్ట్రంలో జిల్లాల కేంద్రాల్లో ఇఫ్తార్ ఏర్పాట్లు. -ఇఫ్తార్ ఏర్పాట్ల కోసం రూ. 1.50 కోట్లు విడుదల.**

ఆంధ్ర ప్రగతి అమరావతి మార్చి 24:
పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రూ. 1.50 కోట్లు నిధులను విడుదల చేసింది. ఈ మేరకు మైనారిటీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి కే హర్షవర్ధన్ ఉత్తరులు జారీ చేశారు. ముస్లిం మైనార్టీల కు అత్యంత భక్తిశ్రద్ధలతో కూడిన రంజాన్ మాసంలో సాయంకాలం ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 27వ తేదీన రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఇఫ్తార్ కార్యక్రమాన్ని విజయవాడలో ఎంజీ రోడ్డులో ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించేందుకు నిర్ణయించారు.

రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు రానున్న 4, 5 రోజులలో జిల్లా స్థాయి ఇఫ్తార్ కార్యక్రమాన్ని వారికి అనువైన రోజున నిర్వహిస్తారు. ఇఫ్తార్ ను జిల్లాస్థాయిలో ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రణాళికాబద్ధంగా పకడ్బందీగా నిర్వహించాలని మైనార్టీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి కే. హర్షవర్ధన్ ఉత్తర్వులు జారీ చేశారు. విజయవాడ ఎంజీ రోడ్డు ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లోసెంటర్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేయబోయే రాష్ట్రస్థాయి




ఇఫ్తార్ కార్యక్రమానికి రూ. 75 లక్షలు మొత్తాన్ని ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వం విడుదల చేసిన మొత్తంలో మిగతా రూ. 75 లక్షలు మొత్తాన్ని జిల్లాల వారీగా కేటాయించి ఆయా జిల్లాల కలెక్టర్ల నేతృత్వంలో జిల్లాస్థాయిలో ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు.

జిల్లాలలో ముస్లిం మైనారిటీల జనాభా ప్రాతిపదికన ఇఫ్తార్ కోసం నిధుల కేటాయింపు జరిగింది. శ్రీకాకుళంకు రూ. 1.50 లక్షలు, విజయనగరం కు రూ. 1.50 లక్షలు, మన్యం కు రూ. 1 లక్ష, అల్లూరి సీతారామరాజు జిల్లాకు రూ. 1 లక్ష, విశాఖపట్నంకు రూ.3 లక్షలు, అనకాపల్లి కి రూ.2 లక్షలు, కాకినాడకు రూ.3 లక్షలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమకు రూ.3 లక్షలు, తూర్పుగోదావరి కి రూ.3 లక్షలు, పశ్చిమగోదావరి కి రూ.3 లక్షలు, ఏలూరుకురూ.3 లక్షలు, కృష్ణా కు రూ.3 లక్షలు, గుంటూరుకు రూ.4 లక్షలు, బాపట్ల కు రూ.3 లక్షలు, పల్నాడుకు రూ.3 లక్షలు,ప్రకాశం కురూ.3 లక్షలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుకు రూ.5లక్షలు, కర్నూల్ కు రూ.4 లక్షలు, నంద్యాల కు రూ.5 లక్షలు, అనంతపురంకు రూ.3.50 లక్షలు, శ్రీ సత్య సాయిజిల్లాకు రూ.3 లక్షలు, వైఎస్ఆర్ కడపకురూ.3.50 లక్షలు, అన్నమయ్య జిల్లాకు రూ.4లక్షలు, చిత్తూరు కు రూ.3 లక్షలు, శ్రీ బాలాజీ జిల్లా కు రూ.3 లక్షలు ప్రకారం జిల్లా స్థాయి ఇఫ్తార్ నిర్వహణకు నిధులు కేటాయిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లకు నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అప్పజెప్పడం జరిగింది.

# ఆర్డీఎస్ కుడికాలువకు మోక్షం ఎప్పుడో..!

ఆంధ్ర ప్రగతి కర్నూలు మార్చి 24:
కర్నూలు పశ్చిమ ప్రాంతంలో సాగునీరు తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు సాగునీరు లేక రైతులు వలస బాటలు పట్టే పరిస్థితి నెలకొంది. ఆర్డీఎస్ కుడి కాలవను నిర్మించడం ద్వారా ఈ ప్రాంత రైతులకు వేల హెక్టార్లకు నీరు అందించడం ద్వారా రైతులు వలస బాట పట్టకుండా ఇక్కడే పంటలు పండించుకునే పరిస్థితి నెలకొంటుంది. ఈ ప్రాంత నాయకులు దీని పైన దృష్టి సారించి రైతులకు మేలు చేకూరే విధంగా అసెంబ్లీలో ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణం పైన వారి గళాన్ని వినిపించాలి. కర్నూలు జిల్లా కోసిగి మండలం అగసనూరు గ్రామ సమీపంలో తుంగభద్రా నదిపై ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మించుకోవడానికి బ్రిజేష్ కుమార్ 2013 సంవత్సరము న ఆర్ డి ఎస్ కాలువకు నాలుగు టిఎంసి నికరజలాలు హక్కులుగా కేటాయించినప్పటికీ ప్రభుత్వాలు నిధులు కేటాయించకుండా కర్నూలు జిల్లా పశ్చిమ గ్రామాలు శాశ్వత కరువు ప్రాంతాలుగా మార్చారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం తుంగభద్ర నదిలో ప్రతిఏటా 150 టీఎంసీలు వరద జలాలు శ్రీశైలంలో కలుస్తున్నాయి. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాంతంలోని రిజర్వాయులు నిర్మాణాలకు నిధులు






కేటాయించకుండా మోసపూరిత వాగ్దానాలతో కర్నూలు పశ్చిమ ప్రాంతాల అభివృద్ధి లేకుండా చేస్తున్నారు. ఏపీ విభజన చట్టం హామీలు అమలు చేయడం లేదు. రాయలసీమ హక్కుల పత్రం అయినా శ్రీ బాగు ఒప్పందమును అమలు చేయకుండా ప్రాంతాల అసమానతలకు ప్రభుత్వాలే కారణం. తుంగభద్రా నదిపై ఆర్ డి ఎస్ ఆయకట్టు నుంచి 135 కిలోమీటర్లు ప్రధాన కాలువ మరియు కోసికి పెద్ద చిన్న మరివీడు గ్రామాల వద్ద నాలుగు టిఎంసిలు సామర్థ్యంతో రిజర్వార్లు నిర్మించే విధంగా ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణానికి 1985 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ 2019లో జనవరిలో ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం జీవో జారీ చేసింది. కానీ అది ఇప్పటికీ కార్యరూపం దాల్చకపోవడం రైతుల పాలిట శాపమని చెప్పుకోవచ్చు. ఆడిఎస్ కుడి కాలువ సాధన సమితి అధ్యక్షులు కేఆర్ రాఘవరెడ్డి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, ఎం. స్వామి దాసు కన్వీనర్ , బతకన్న, నీలకంఠ,గణేష్ కన్వీనర్లు, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెస్,నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు ప్రసన్న కుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న,సిపిఐ భాస్కర్ , సిపిఐ ఎఐటియుసి నాయకుడు తిమ్మ గురుడు, ఏనుగు బాల సంసోన్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం..!

**-లయన్స్ గవర్నర్ మాఘం గౌతం.**

**-లయన్స్ గవర్నర్ పర్యటన సందర్భంగా మూడు లక్షల రూపాయల సేవా కార్యక్రమాలు.**

**-దివ్యాంగులకు కుట్టు మిషన్లు, వినికిడి యంత్రాలు,చక్రాల కుర్చీలు , మందుల పంపిణీ..**

**-దివ్యాంగ విద్యార్థులు 11 మందికి ఉపకార వేతనాలు.**

**-40 దివ్యాంగ కుటుంబాలకు ఉగాది రంజాన్ సరుకుల కిట్లు పంపిణీ.**

**-జీవనజ్యోతి అంధుల పాఠశాలకు బియ్యం, నిత్యావసర కిట్ల పంపిణీ.**

**-లైఫ్ పరివర్తన సెంటర్ హెచ్ఐవి బాలలకు నిత్యావసర సరుకుల పంపిణీ.**



జీవనజ్యోతి అంధుల పాఠశాలకు బియ్యం , నిత్యావసర కిట్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మాఘం గౌతమ్



స్నేహ వృద్ధాశ్రమానికి వంట సరుకులు అందజేస్తున్న నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు, జిల్లా గవర్నర్ మాఘం గౌతమ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 24:
ఆదివారం లయన్స్ జిల్లా గవర్నర్ మాఘం గౌతం నంద్యాల పర్యటన సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజుల నిర్వహణలో,ఐ.ఎమ్ ఏ .రాష్ట్ర మాజీ అధ్యక్షుడు,లయన్స్ జిల్లా చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ,లయన్స్ జిల్లా చైర్మన్,దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం.పీ.వి. రమణయ్యల పర్యవేక్షణలో పట్టణంలో మూడు లక్షల రూపాయల వ్యయంతో సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు.బాలాజీ కళ్యాణ మండపంలో నిర్వహించిన భారీ సేవా కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాసి నాగ మహేష్, కూర ప్రసాద్ అరవేటి రాఘవేంద్రల సహకారంతో పేద మహిళకు ఉపాధి కోసం తోపుడు బండి, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ లగిశెట్టి విజయ్ కుమార్ శెట్టి,రావుస్ విద్యా సంస్థల అధినేత అప్పారావు, గురు రాజా స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి, గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి,తోట శ్రీనివాస్, కూర మురళీకృష్ణ ప్రసాద్,పోసిన సిల్క్స్ అధినేత పోసిన సుబ్బారావు, రవి ప్రకాష్ ,గోళ్ళ సుదర్శనం, రామన్న, సుధాకర్ రావు, వెంకటేశ్వర్లు, డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్, బాలాజీ విద్యా మందిర్ కరస్పాండెంట్ ఆర్ల వెంకటస్వామిల సౌజన్యంతో 15 మోటార్ తో పనిచేసే కుట్టు మిషన్లు,బేకర్స్ పార్క్ అధినేత సవ్వా మనోహర్ రెడ్డి, దంత వైద్యులు డాక్టర్ రాజీవ్,ఇమ్మడి వెంకట రామకృష్ణుడు, రాయసం బాబురావు, శ్రీ రామ డిజిటల్ అధినేత చంద్రమోహన్ ల ఆర్థిక సహకారంతో 5 చక్రాల కుర్చీలు,బవిరిశెట్టి శ్రీకాంత్, కసెట్టి చంద్రశేఖర్, రావుస్ కళాశాల మౌని చంద్ర, రాహుల్ ప్రింటర్స్ చంద్రమౌళీశ్వర రెడ్డి, దూదేకుల దస్తగిరి, నాగ వీరాంజనేయులు విరాళంతో ఆరు మంది బధిరులకు వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు.22 మంది పేద విద్యార్థులకు రెండు వేల రూపాయల చొప్పున గోళ్ల సుదర్శనం,బాల అకాడమీ రవీంద్రనాథ్,ఎలుకూరి సురేష్, చింతమాని లాలి స్వామి,గుండె వైద్య నిపుణులు డాక్టర్ మురళీకృష్ణ ల సహకారంతో ఉపకార వేతనం అందజేశారు. నంద్యాల వికలాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆంధ్ర మెడికల్స్ అధినేత రమేష్ సౌజన్యంతో 10 మంది దివ్యాంగులకు నెలవారి మందులు అందజేశారు.

స్థానిక స్నేహ వృద్ధాశ్రమానికి లయన్స్ యువజన విభాగం సభ్యులు కూర ప్రసాద్, రాజ్ భవన్, వంకదారి భరత్, కిషోర్ , సుహాస్ రాఘవ, పవన్, రాఘవ, డాక్టర్ శ్రవణ్ కుమార్, సందీప్, సుజిత్ రాఘవ, బొగ్గరపు పవన్ ల సౌజన్యంతో 100 కేజీల కంది బేడలు అందజేశారు. స్నేహ వృద్ధాశ్రమంలో స్వామి రెడ్డి, ఉపేంద్ర రెడ్డి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. నంద్యాల శివార్లలో పోసిన సిల్క్స్ అధినేత పోసిన సుబ్బారావు ఏర్పాటుచేసిన లయన్స్ క్లబ్ స్వాగత బోర్డ్ ను లయన్స్ గవర్నర్ మాఘం గౌతం ఆవిష్కరించారు. పోలూరురోడ్డు లో ఉన్న జీవనజ్యోతి అంధుల పాఠశాలలో ఉన్న 25 మంది అంధ విద్యార్థులకు కాస్మొటిక్స్ కిట్లు,50 కేజీల బియ్యం లైన్స్ క్లబ్ కోశాధికారి మామిళ్ల నాగరాజు సౌజన్యం తో అందజేశారు. 40 మంది దివ్యాంగ కుటుంబాలకు ఉగాది, రంజాన్ సరుకుల కిట్లను సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు కుంచా మహేశ్వరరెడ్డి,లెక్చరర్ కుమ్మరి సురేష్, రావుస్ కళాశాల ప్రిన్సిపల్ రొడ్డా సుంకయ్య, పాలూరి ప్రశాంత్,జాకీర్ హుస్సేన్ ,డివి సుబ్బయ్యల సహకారంతో అందజేశారు. లైఫ్ పరివర్తన సెంటర్ హెచ్ఐవి బాలలకు నిత్యావసర సరుకులు పసుపులేటి రఘురాముడు సహకారంతో అందించారు.వివిధ సేవా కార్యక్రమాలకు సహకరించిన దాతలను సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు కసెట్టి వేణుమాధవ్, ఎం.పీ. వి. రమణయ్య, సతీష్ కుమార్ ల సహకారంతో శాలువా పూలమాలలతో సత్కరించి అభినందించారు.

మధ్యాహ్నం బాలాజీ కళ్యాణమండపం సమావేశ భవనంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ జిల్లా గవర్నర్ మాఘం గౌతమ్ మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ గత ఐదు దశాబ్దాల పైగా ప్రజలకు విస్తృత




నంద్యాల శివారులో లయన్స్ క్లబ్ స్వాగత బోర్డును ఆవిష్కరిస్తున్న లయన్స్ క్లబ్ గవర్నర్ మాఘం గౌతమ్

సేవలు అందిస్తున్న దని ప్రశంసించారు. జీవనజ్యోతి అంధుల పాఠశాలకు క్లాస్ రూమ్ బెంచీల కోసం విరాళం ప్రకటించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు పలువురు తమ పిల్లలను లయన్స్ క్లబ్ లో చేర్పించి వారితో సేవా కార్యక్రమాలను నిర్వహింప చేసి సేవా వారసత్వాన్ని అందించడం విశేషం అన్నారు. పిల్లలకు ఆస్తులతో పాటు సేవా తత్వాన్ని కూడా వారసత్వంగా పంచాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ మాజీ చైర్మన్ ఏ. వి.ఆర్. ప్రసాద్ మాట్లాడుతూ అంధుల కోసం కృత్రిమ మేధ తో రూపొందించిన కంటి అద్దాలను నంద్యాలలో, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో దృష్టిలోపం ఉన్నవారికి అందించడానికి అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థతో సంప్రదిస్తామని ప్రకటించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్ భవిష్యత్తులో నంద్యాల లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేస్తామని ప్రకటించారు . లయన్స్ గవర్నర్ మాఘం గౌతమ్ ను నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా




సమావేశంలో ప్రసంగిస్తున్న లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మాఘం గౌతమ్.



నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో దివ్యాంగులకు కుట్టు మిషన్లు, చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ గవర్నర్ మాఘం గౌతమ్.

సత్కరించారు. ఈ కార్యక్రమాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ సంస్థల మాజీ చైర్మన్ ఎవిఆర్ ప్రసాద్ , జాన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, నెల్లూరు లయన్స్ క్లబ్ నాయకులు విక్రమ్, కిరణ్, ఎంపీ వి రమణయ్య,లయన్స్ సభ్యులు, వివిధ సేవా కార్యక్రమాలకి సహకరించిన దాతలు, లబ్ధిదారులు లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మాఘం గౌతమ్ పర్యటనలో జరిగిన సేవా కార్యక్రమాలలో సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ గెలివి సహదేవుడు , ఆంజనేయులు గుప్తా పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ రోడ్ల పనులు 100 శాతం పూర్తి.

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 24 :**
ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా ప్రారంభించిన రోడ్ల నిర్మాణ పనులు వంద శాతం పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్ అండ్ బీ రోడ్లకు ఉన్న పాట్ హెూల్స్ ను జిల్లాలో వంద శాతం పూర్తి చేయడం, అదే విధంగా పంచాయతీ రోడ్లకు సంబంధించి స్థానిక ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సిసి రోడ్లను 96 శాతం పూర్తి చేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపారని ఇందుకు సంబంధించిన అధికారులను కలెక్టర్ అభినందించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి నిర్దేశించిన 75 లక్షల పని దినాల లక్ష్యంలో ఇప్పటి వరకు 73 లక్షల పని దినాలు




కల్పించామని... పెండింగ్లో ఉన్న లక్ష్యాన్ని అధిగమించి ఉపాధి వేతన దారులకు పనులు కల్పించడంలో ఎంపీడీవోలు, క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పంట నీటి కుంటలు, పర్కులేషన్ ట్యాంక్స్, ఫిష్ ట్యాంక్స్ తదితర వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 31వ తేదీ సాయంత్రంలోగా మస్టర్ మొత్తాన్ని వంద శాతం పూర్తి అప్డేట్ చేసి సంబంధిత బిల్లులు అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పి4 సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్న నేపథ్యంలో ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని లైవ్ ద్వారా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ అధికారులను, ఎంపీడీవోలను ఆదేశించారు. అదే విధంగా జిఓఎంఎస్. 37 ప్రకారం నియోజకవర్గ ప్లాన్ ఏర్పాటు ఏర్పాటు చేసేందుకు నోడల్ ఆఫీసర్లను నియమించామన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా గ్రీవెన్స్ కు వచ్చే వారి దరఖాస్తులను మండల స్థాయిలోనే పరిష్కరించేలా చూడాలన్నారు. జిల్లాలోని పట్టణాలలో ఉన్న ప్రధాన కూడళ్ల వద్ద చలువ పందిళ్ళు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. వేసవి కాలంలో త్రాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పి4 సర్వేకు సంబంధించిన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. శ్రీశైలంలో జరగు ఉగాది ఉత్సవాలకు సంబంధించి పెద్ద ఎత్తున కర్ణాటక నుండి ప్రజలు వస్తున్న సందర్భంగా మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓ, ఆత్మకూరు ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. అకాల వర్షాల వల్ల కోవెలకుంట్ల, దొర్నిపాడు, గోస్పాడు మండలాల్లో పంట నష్టం అంచనాలను గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలని సంబంధిత తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

# పిజిఆర్ఎస్ కార్యక్రమం ఉ.9:30 నుండి మ.12:30 గం.ల వరకు.

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 24:**
వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉ.9:30 గం.లకు ప్రారంభించి మ.12:30 గం.లకు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో అర్జీల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు తీవ్రతరమవుతున్న నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉ.9:30 గం.లకు ప్రారంభించి మ.12:30 గం.లకు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలందరూ గమనించి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# పేద రోగులకు పీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసా.

## -రూ. 12 లక్షల పీఎం రిలీఫ్ ఫండ్ నిధుల విడుదల.

## -ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

ఆంధ్రప్రగతి నంద్యాల జిల్లా మారుతి 24
అనారోగ్యంతో ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న పేద రోగులకు ప్రధానమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని, నంద్యాల జిల్లాలో నలుగురు పేద రోగులకు ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రూ. 12 లక్షల నిధులు నా ద్వారా రోగులకు విడుదల అయ్యాయని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ఆదివారం ఓ ప్రకటనలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరిస్తూ నాగాలుటి బి సి కాలనీకి చెందిన షేక్ గౌషియా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటుందని, అలాగే నంద్యాల పూలసుబ్బయ్యతోట ప్రాంతానికి జి. దేవి, కరిమద్దేల గ్రామానికి చెందిన గిరిరెడ్డి గాయత్రి, సుంకేసుల గ్రామానికి చెందిన చింతమనేని పెద్ద సుబ్బాయ్యలు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స తీసుకుంటున్నారని, రోగులు, వారి కుటుంబ సభ్యులు తమను సంప్రదించడంతో ఆ కుటుంబాలకు కొంత ఆర్థిక సహకారం అందించేందుకు తన ఎంపీ లెటర్ ద్వారా పీఎం రిలీఫ్ ఫండ్ కు పంపడంతో ప్రధాన మంత్రి కార్యాలయం వెంటనే స్పందించి ఒక్కొక్క భాధితులకు రూ. 3 లక్షలు చొప్పున నలుగురు రోగులకు రూ. 12 లక్షలు పీఎం రిలీఫ్ ఫండ్ నిధులు విడుదల చేసి నేరుగా రోగి బ్యాంక్ అకౌంట్ కే జమచేయడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. రోగులు, వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ జబ్బుతో ఆసుపత్రిలో చేరి ఆర్థికంగా ఇబ్బంది పడుతూ మా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరమ్మను ఆశ్రయించగా మా ఆసుపత్రి బిల్లులు, ఎంపీ లెటర్ తో ప్రధాన మంత్రి కార్యాలయంకు ఎంపీ శబరమ్మనే పంపించి అవసరమైన ఆసుపత్రి బిల్లులకు పీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు చేయించి మా బ్యాంకు అకౌంట్ కే జమచేయడం ఎంతో ధైర్యం ఇచ్చిందని పీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరమ్మకు ప్రత్యేక ధన్యవాదములు చెబుతున్నామని రోగులు, వారి కుటుంబ సభ్యులు తెలిపారు.



# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించండి.

## -ఫిర్యాదుదారుల అభిప్రాయాలు సేకరించండి. -పిజిఆర్ఎస్ కు 203 దరఖాస్తులు.

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 24:**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి నాణ్యతతో పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరించడంతోపాటు ఫిర్యాదుదారుల నుండి అభిప్రాయాలు సేకరించాలన్నారు. జిల్లాలో దాదాపు 30 వేల అర్జీలు పరిష్కరించామని సంబంధిత ఫిర్యాదుదారుల నుండి అభిప్రాయాలు సేకరించేందుకు ప్రత్యేకత తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యను సరైన రీతిలో పరిష్కరించకుండా ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో ముగించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా ఎండార్స్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.



1) గడివేముల మండలం గడిగరేవుల గ్రామానికి చెందిన శ్రీనివాసులు తనకు సర్వే నెం.245బి నెంబరులో ఎకరా పది సెంట్ల భూమి ఉందని, సదరు పొలంలో నంద్యాల-నందికొట్కూరు పక్కన ఉన్న పవర్ గ్రిడ్ కార్పొరేషన్ తీగలు ఉన్నందున మా జీవనఉపాధికి చాలా ఇబ్బందిగా ఉందని సదరు పొలాన్ని పరిశీలించి తీగలు తీయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ దరఖాస్తు సమర్పించుకున్నారు.
2) చాగలమర్రి మండల కేంద్రానికి చెందిన ముల్లా అబ్దుల్లాకు సర్వే నెం.323/3, 323/4, 323/5, 332/1, 332/2, 333 లో కొంత పొలం వుందని, గతంలో జరిగిన రీసర్వేలో భాగంగా సదరు భూమిని జాయింట్ ఎల్పిఎంగా మార్చడం జరిగిందని, సదరు పొలాన్ని తిరిగి సబ్ డివిజన్ గా చేయమని కోరుతూ




జిల్లా కలెక్టర్ దరఖాస్తు సమర్పించుకున్నారు.
3)గోస్పాడు మండలం చాపిరేవుల గ్రామంలో స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించి ఇస్తామన్న సమయంలో ఇవ్వలేకపోవడానికి గల కారణాలేంటిని గోస్పాడు తాసిల్దార్ ను కలెక్టర్ ప్రశ్నించారు.
4) సిరివెళ్ల మండలం మహాదేవపురం చెంచు కాలనీవాసులకు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో వున్న ఇబ్బందులను పరిశీలించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా ఈ కార్యక్రమంలో 203 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# కోడుమూరు ఎస్సి హాస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేయాలి.

## -ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు గౌడ్.

**ఆంధ్ర ప్రగతి కోడుమూరు మార్చి 24:**
కోడుమూరులోని ఎస్సీ వసతి గృహంలోని విద్యార్థులపై జరిగిన దాడి ఉన్నత అధికారుల పర్యవేక్షణలో లోపమే,వారి నిర్లక్ష్యమే కారణమని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములుగౌడ్ ఆరోపించారు. కోడుమూరు ఎస్సీ హాస్టల్లో 10వ తరగతి విద్యార్థి తోటి 7,8వ తరగతి విద్యార్థులను చితకబాదిన సంఘటనకు బాధ్యునిగా చేస్తూ వార్డెన్ రాముడు తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు.గత కొద్ది రోజుల కింద విద్యార్థులపై దాడి జరిగిందని తెలిసినా కూడా అక్కడ ఉన్న అధికారులు జరిగిన సంఘటనపై విచారణ చేయకుండా తాత్సరం చేయడం దారుణమన్నారు.సోషల్ మీడియాలో వారం రోజుల కిందట జరిగిన సంఘటనపై వైరల్ కావడంతో అధికారులు అందరూ ఉరుకులు, పరుగులు పెట్టి విచారణ చేస్తున్నారని పేర్కొన్నారు.జిల్లాలో చాలా చోట్ల వసతి గృహలలో ఇలాంటివి అనేక సంఘటనలు జరుగుతున్న కూడా, పర్యవేక్షణ చేయని అధికారులు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే హడావుడి చేస్తారని ఏద్దేవా చేశారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు వసతిగృహలను వారానికి ఒకసారి తనిఖీ చేసి,వీలైతే రాత్రిబస చేసి విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలని కోరారు.అప్పుడే వసతి గృహాలు బాగుపడతాయాని,ఇలా సంఘటనలు జరిగినప్పుడు స్పందిస్తే ఇలానే ఉంటాయాని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సంఘటనపై తక్షణమే వార్డెన్ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ గా డిమాండ్ చేస్తున్నామని,లేనిచో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి,ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు.



# క్రికెట్ బెట్టింగ్ జోలికెళితే కఠిన చర్యలు తప్పవు..!

## -క్రికెట్ మ్యాచ్ లను వినోదం కోసం మాత్రమే చూడాలే తప్పా... కుటుంబాలలో విషాదం నింపేలా ఉండకూడదు.


## -ఐపీఎల్ క్రికెట్ 2025 జరుగుచున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా. -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.

**ఆంధ్ర ప్రగతి క్రైమ్ నంద్యాల, మార్చి 24:**
అమాయక ప్రజలను, యువకులను లక్ష్యంగా చేసుకొని, ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చని ఆశలు రేకెత్తించేలా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ అమాయకులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా హెచ్చరించారు.
ఐపీఎల్ క్రికెట్ 2025 జరుగుచున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ నిఘా పెంచడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. అమాయకుల బలహీనతలను ఆసరాగా చేసుకుని ఎవరైనా డబ్బు ఆశ చూపించి క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించబోమన్నారు. ఏపీ జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,



సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు. బెట్టింగులకు పాల్పడుతుంట్లయితే వారికి నచ్చచెప్పి ఆ ఊబిలో నుండి బయటకు తీసుకురావాలన్నారు. గతంలో బెట్టింగ్ లకు పాలపడిన వారిపై, అనుమానితుల పై నిఘా ఉంచామన్నారు.ఆన్ లైన్/ ఆఫ్లైను ద్వారా బెట్టింగ్ కు పాల్పడిన, గుంపులు గుంపులుగా కూర్చుని సెల్ చూస్తూ బెట్టింగ్స్ వేస్తున్న అలాంటి వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నంద్యాల జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే సదరు సమాచారాన్ని డయల్ 100/112 కు సమాచారమివ్వాలని జిల్లా ఎస్.పి గారు విజ్ఞప్తి చేశారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. శ్రమించకుండా వచ్చే నగదు వెనుక అనేక నష్టాలు దాగి ఉంటాయని యువత గుర్తెరగాలని, కేసుల్లో నిందితులుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, తమ తల్లిదండ్రుల కోసం ఉన్నతంగా బ్రతకాలని, బెట్టింగ్ రాయుళ్ళ వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా హెచ్చరించారు.

# ముసలమడుగు స్మశాన భూమి ఆక్రమణపై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మార్చి 24:నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం ముసలమడుగు గ్రామంలో గల సర్వేనెంబర్ 679 /ఐ1 లోని మాలల స్మశాన వాటిక భూమిని పరిరక్షించాలని నంద్యాల జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం ఆవరణంలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో శాంతియుత నిరసన తెలియజేసి, తదనంతరం కలెక్టర్ రాజకుమారి గారికి వినతిపత్రం అందజేసినట్లు జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి సొగరాజు మునెయ్య మాల తెలిపారు. సొగరాజు మునెయ్య మాట్లాడుతూ తాము మరియు ముసలమడుగు గ్రామ ప్రజలతో కలిసి చేసిన ఫిర్యాదుపై కలెక్టర్ గారు స్పందించి ఆత్మకూరు ఆర్డీఓ గారిచే విచారించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

# ఆస్తి పన్ను పెంపుదలను నిలిపివేయండి.

ఆంధ్ర ప్రగతి ఆత్మకూర్ మార్చ్ 24:
మున్సిపల్ పట్టణాల్లో ఆస్తి పన్ను పెంపుదలను నిలిపివేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు ఏ సురేంద్ర, డి రామ్ నాయక్, షేక్ ఇస్మాయిల్, వీరన్న లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పట్టణాలు నగరాలలో ఆస్తి పన్ను ముగింపు విధానాన్ని మార్చుతూ మున్సిపల్ కార్పొరేషన్ చట్టాలలో సవరణ చేస్తూ ఆర్డినెన్స్ నెంబర్ 16/2020 నీ విడుదల చేసిందని అన్నారు. ఈ ఆర్డినెన్స్ ను సవరణ చట్టం 44/2020 గా అసెంబ్లీలో ఆమోదించారని గుర్తు చేశారు. అప్పటివరకు ఉన్న అధ్య విలువలపై ఆస్తి పన్ను(ఇంటి పన్ను) మదింపు చేసే విధానాన్ని మార్చుతూ ఆస్తి క్యాపిటల్ విలువపై




ఆస్తి పన్ను మదింపు చేసే విధానాన్ని ఈ చట్టం ద్వారా ప్రవేశపెట్టారని అన్నారు. దీనిని అమలు జరపడం కోసం రూల్స్ రూపొందించి ఆర్డినెన్స్ విడుదల చేసిన మరుసటిరోజే అనగా నవంబర్ 24 ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 0.25 శాతం అదనపు అప్పుకు అనుమతి పొందడం కోసం ఈ చట్ట సవరణ చేశారని కేవలం ఒకసారి మాత్రమే అప్పు పొందడం కోసం ప్రజలపై శాశ్వత భారాన్ని చట్ట సవరణ చేశారని వివరించారు. ప్రస్తుత ఆస్తి పన్ను ఏటా 15% చొప్పున పెంచితేనే ఈ చట్టం వచ్చిన నాటి నుంచి నేటికీ ఆస్తి పన్ను 100% పెరిగిందని పేర్కొన్నారు. ఇంటి పన్ను చెల్లించాలని అధికారులు మైకుల ద్వారా ఆర్భాట ప్రచారాలు చేస్తున్నారు కానీ ప్రజలు ఎదుర్కొంటున్న కనీసం మౌలిక వసతులు తీర్చడంలో విఫలమయ్యారన్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి పదిహేను శాతం ఆస్తి పనులు పెంపుదల లేకుండా తక్షణమే నిలిపివేయాలని వారు సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 25 మార్చి 2025

# కె.సి.కెనాల్ లో నీటి ప్రవాహం పెంచండి.

**-ఆయకట్టు రైతుల మధ్య గొడవలు లేకుండా చేయండి.**

**-మొత్తం ఆయకట్టుకు సాగు నీరు అందించి పంటపొలాలు కాపాడండి.**

**-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 24:




కేసీ కెనాల్ కు నీటి ప్రవాహం తక్కువగా వస్తున్నందు వల్ల పోన్నాపురం రెగ్యులేటర్ నుండి నూనెపల్లె కెనాల్ కు నీళ్లు రాకపోవడం తో పుసులూరు, మిట్నాల, గుంతనాల, పాండురంగాపురం, శివరామపురం, తెల్ల పూరి గ్రామాల్లోని పొలాలకు నీళ్లు పారకపోవటం వల్ల పంటలు ఎండిపోతున్నాయి అలాగే ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని ఆయకట్టు చివరి భూములకు కూడా సక్రమంగా నీరు అందడం లేదు . అందువల్ల నంద్యాల ప్రాంతం, ఆళ్లగడ్డ ప్రాంత రైతుల మధ్య సాగునీటి కోసం ప్రధాన కాలువల వద్ద సాగునీటి యుద్ధాలు జరిగే పరిస్థితి ఏర్పడింది.. కావున జిల్లాలోని ఇరిగేషన్ ఉన్నతఅధికారులు మరియు ప్రజా ప్రతినిధులు వెంటనే జోక్యం చేసుకొని ఇరుప్రాంతంలోని ఆయకట్టు చివరి భూముల్లన్ని ంటికి సాగునీరు అందించేందుకు కేసి మెయిన్ కెనాల్ లో నీటి ప్రవాహం పెంచాలని, రైతుల మధ్య సాగునీటి కోసం కొట్లాటలు జరగకుండా నివారించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాలజిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడు టి. రమేష్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు, నంద్యాల మండల నాయకులు వి. బాల వెంకట్ గార్లు సంయుక్త ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. నంద్యాల మండలంలో ని 8 గ్రామాలో సుమారు మూడు వేల ఎకరాల్లో మిరప, మినుము, వరి పంటలు ఎండిపోతున్నాయని, గ్రామాల్లో కుంటల్లో కూడా నీరు ఖాళీ అయి కనీసం పశు పక్షాదులకు త్రాగునీరు కూడా లేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. అలాగే ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని దొర్నిపాడు, ఆళ్లగడ్డ, సిరివల్ల మండలాల్లో ఆయకట్టు చివరి భూములు వరకు నీళ్లు వెళ్లకపోవడం వల్ల పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయి. ఫలితంగా జిల్లాలో రైతాంగం తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉన్నది. కావున జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ఇరిగేషన్ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని జిల్లాలోని రైతాంగం, ప్రజల్ని ఆదుకోవడం కోసం కేసీ కెనాల్ కు అధికంగా నీరు విడుదల చేయాలని , పంట పూర్తిగా వచ్చేవరకు నీళ్లు అందించాలని కోరారు.

# నంద్యాల ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా, చీరలను పంపిణీ.






ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 24:

ఈ పవిత్ర మాసం రంజాన్ పండగను పురస్కరించుకొని నిరుపేద ముస్లిం కుటుంబాలకు హిందూ సోదరులకు కులమతాలకు అతీతంగా రంజాన్ కిట్లు మరియు చీరలు సుమారు 300 కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగిందని రాబోవు కాలంలో ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో రాజకీయాలకు కులమతాలకతీతంగా మరెన్నో దాన ధర్మ కార్యక్రమాలు చేపడతానని.తెలుపుతూ తన తండ్రి ఎస్.ఏ.గఫుర్ బాటలోనే తాను నడుస్తానని ప్రతి ఏడూ రంజాన్ మాసంలో రంజాన్ తోఫా, చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఇలాగే ఎన్నో దానధర్మాలకు ముందుంటామని నంద్యాల అవాజ్ కమిటీ అధ్యక్షుడు ఎస్.ఏ.బాబుల్లా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈద్ ఉల్ ఫిత్ర".ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారు. పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తున్నాయి.'పండుగ'అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే..దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుంది.'పండుగ'మానావాళికి మంచిని బోధిస్తుంది.ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే "రంజాన్" పండుగ సైతం ఇదే మంచిని మానవాళికి బోధించడంతో ముస్లింలు దానధర్మాలు చేస్తూ అల్లా బోధించిన మార్గాన్ని అనుసరిస్తున్నారు అనడానికి నిదర్శనమని ఎస్ఏ బాబుల్లా అన్నారు. దానం చేయడంలోనే మహా సంతోషం ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఏ.గఫుర్,కుదుస్, హుస్సేన్ భాష,కమల్,నదీమ్,రఫీ,రసూల్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి 62 ఫిర్యాదులు.

**-ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి. -జిల్లా ఎస్పీ. అధిరాజ్ సింగ్ రాణా .**

**ఆంధ్ర ప్రగతి**
**నంద్యాల క్రైమ్ మార్చి 24'**






నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 62 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదిదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించి చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని పోలీసు అధికారులను ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, సివిల్ తగాదాలు,అత్తారింటి వేధింపులు, మొదలగునవి ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి మంద. జావళి ఆల్ఫోన్స్ , జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 24:

గత నెల 20 తేదీన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ రాష్ట్ర ప్రథమ మహాసభ సందర్భంగా కొన్ని తీర్మానాలను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ తీర్మానాలన్నింటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ మార్చి నెల ఒకటో తేదీ నుండి నిర్వహించడం జరిగింది. మీటర్ రీడర్స్ ఒకటో తేదీ బిల్డింగు చేసే సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి మా నిరసనను వ్యక్తం చేయడం జరిగింది. బిల్లింగ్ అనంతరము ఈనెల 18వ తేదీన డివిజన్ ఆఫీసుల యందు ధర్నా మరియు వినతి పత్రం సమర్పించడం జరిగింది. అందులో భాగంగా మా నంద్యాల డివిజన్ ఆఫీస్ నందు ధర్నా నిర్వహించి శ్రీనివాసరెడ్డి డి ఈ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. మా సమస్యల పైన డి సానుకూలంగా స్పందిస్తూ మీ సమస్యలను పై అధికారుల దృష్టికి తెలియజేస్తానని విన్నవించడం జరిగింది. అదేవిధంగా ఈనెల 20వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ కమిటీ తీర్మానాలలో భాగమైనటువంటి ఎస్పీ కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమాన్ని మా నంద్యాల జిల్లాలోని ఎస్పీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి టెక్నికల్ డిఈ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. దీనిపైన టెక్నికల్ డిఈ స్పందిస్తూ మీ సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని చెప్పడం జరిగింది. మరియు రాష్ట్ర కమిటీ తీర్మానాలలో భాగంగా ఈరోజు అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడంలో భాగంగా మా జిల్లా కలెక్టర్ కార్యాలయం అయినటువంటి నంద్యాలలో జిల్లా కలెక్టర్ సమక్షంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. మా సమస్యలను కలెక్టర్ గారికి విన్నవించడం జరిగింది. మా ప్రధాన సమస్యలు విద్యుత్ సంస్థలో పనిచేస్తున్నటువంటి మీటర్ రీడర్స్ యొక్క ఉద్యోగ భద్రత మరియు నెలవారి వేతనాలు అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించడం జరిగింది. విద్యుత్ సంస్థ ను నమ్ముకొని






10 నుండి 15 సంవత్సరములుగా పని చేస్తున్నటువంటి విద్యుత్ మీటర్ రీడర్స్ స్మార్ట్ మీటర్లు వస్తున్నటువంటి తరుణంలో మీటర్ రీడర్లు ఉపాధి కోల్పోయి రోడ్డున పడకుండా విద్యుత్ సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని అనేక పోరాటాలు చేయగా, 2024 ఫిబ్రవరి 20వ తేదీన అడిషనల్ సెక్రటరీ మరియు మూడు డిస్కం సీఎండీల మరియు మీటర్ రీడర్స్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి, ఆ సమావేశంలో ప్రధానమైన నాలుగు అంశాలపై చర్చించగా, ఆ చర్చలలో భాగంగా అడిషనల్ సెక్రటరీ గారు నాలుగు అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగిన అనంతరం మీటర్ రీడర్స్ కు మినిట్స్ రూపంలో మీటర్స్ కు హామీ ఇవ్వడం జరిగింది. అవి ఒకటి స్మార్ట్ మీటర్లు వస్తే మీటర్ రీడర్స్ కు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తామని మరియు మీటర్ రీడర్స్ కు ఎస్ క్రో అకౌంట్ ద్వారా ప్రతినెలా వేతనాలు చెల్లించాలని ఇచ్చి ఉన్నారు. సిఎండి లుఎస్క్రో అకౌంటు అమలు చేయమని ఆదేశించిన, క్రింది స్థాయి అధికారులు అమలు పరచడం లేదు అదేవిధంగా మూడు కంపెనీల పరిధిలో ఒకే పని దినాలు అమలు చేయాలని ఇచ్చి ఉన్నారు. 2019 తరువాత మీటర్స్ కు ఒక పైసా కూడా పెంచలేదు. పెంచే విషయం త్వరగా పరిశీలించి వేతనం పెంచుతామని చెప్పడం జరిగింది. కానీ ఇంతవరకు అమలు చేయలేదు స్మార్ట్ మీటర్లు వస్తున్న నేపథ్యంలో విద్యుత్ మీటర్ రీడర్స్ ఉపాధి కోల్పోకుండా సంస్థలోనే సబ్ స్టేషన్ ఆపరేటర్లుగా ఐటిఐ అర్హత ఉన్నవారికి ఇవ్వాలని, అలాగే వాచ్మెన్లుగా అండ్ వార్డుగా నియమించాలని ప్రతి డివిజన్ మరియు సబ్ డివిజన్ పరిధిలోని బ్రేక్ డౌన్ గ్యాంగ్స్ (3ం1) ముగ్గురు ఐటిఐ ం ఒకరు నాన్ స్కిల్డ్ వర్కర్ గా నియమించడం వలన ట్రీ కటింగ్, మెయింటెనెన్స్, నిరంతర విద్యుత్ సప్లై అంతరాయం లేకుండా నిర్వహించేందుకు ఉపయోగపడే విధంగా మీటర్ రీడర్స్ ను ఉపయోగించుకోవాలని. ఎం ఆర్ టి స్కిల్ డు అండ్ అన్స్కిల్డ్ వర్కర్స్ గా నియమించాలని, మరియు 12 రోజుల రీడింగ్ అనంతరము మీటర్ లీడర్లను డిలీట్, మీటర్లు మార్చడంలో ఉపయోగించుకోవాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమాలు అన్నీ ఏఐటియుసి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు కే ప్రసాద్, పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ కమిటీ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, ఉమ్మడి జిల్లా కార్యదర్శి డి. దస్తగిరి కోయిలకుంట్ల సబ్ డివిజన్ అధ్యక్షులు పటాన్ ఖాజా హుస్సేన్ మరియు మీటర్ రీడర్స్ కే బాబు సాహెబ్, ఎం రవి కుమార్, సి నాగ శేషు, మహేష్ గౌడ్, దుర్గాప్రసాద్, రాఘవ, శివ, హరి, నాగేశ్వరావు, నాగేంద్ర, ఇబ్రహీం, నాగేశ్వరప్ప, వెంకట నవీన్, చిన్న లింగన్న, అనిల్ కుమార్, రాజు, సుధీర్, వెంకటేశ్వర్లు, జి మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇంటి స్థలం దక్కలేదనే కక్షతోనే సుధాకర్ రెడ్డిహత్య !

## -48 గంటల్లో హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ మార్చ్ 24:**

ఈ నెల 22 వ తేదీ ఉదయము సుమారు 08.00 గంటలకు బండి ఆత్మకూరు మండలము, జి సి పాలెం నుండి నారాయణపురం గ్రామాల మధ్య ఉన్న బొగ్గుల కాలువ, అలుగు వంక వద్ద, నంద్యాల సుధాకర్ రెడ్డి ను అతి కిరాతకముగా హత్య చేసిన ఘటనలో, ఈ కేసులోని ముద్దాయిలను (4) ఈ దినము బండి ఆత్మకూర్ మండలము, పెద్ద దేవులపురం గ్రామ పరిసరాలలో గల ఏకశిలా అభయాంజనేయ స్వామి గుడి దగ్గరలో వున్న రోడ్ ప్రక్కన వున్ననీళ్ళ టాంక్ వద్ద అరెస్టు చేయడమైనది.

**నేరస్తులు**

1).గుర్రాల రామ స్వామి, వయసు 62 సం//లు, తండ్రి:గుర్రాల తిరూపాలు, ఇంటి నెంబర్ 4-66, జి.లింగాపురం గ్రామము, బండి ఆత్మకూర్ మండలము.

2).గుర్రాల శివన్న ఏ శివ ఏ,యెహొషువ వయసు 32 సం//లు తండ్రి గుర్రాల రామస్వామి, జి.లింగాపురం గ్రామము, బండి ఆత్మకూర్ మండలము.

3).గుర్రాల తిరుపాలు, 28 సం//లు, తండ్రి: గుర్రాల రామస్వామి, జి.లింగాపురం గ్రామము, బండి ఆత్మకూర్ మండలము.4).గుర్రాల లక్ష్మన్న ఏ లక్ష్మణ్, 23 సం//లు, తండ్రి గుర్రాల రామస్వామి, జి.లింగాపురం గ్రామము, బండి ఆత్మకూర్ మండలము, పైన కనబరచిన ముద్దాయిలు తండ్రీకొడుకులు. 2015 సంవత్సరముల నుండి సదరు ముద్దాయిలకు మరియు మృతుడు నంద్యాల సుధాకర్ రెడ్డి కి వారి ఇంటి వెనుకల వున్న 6 సెంట్ల ఇంటి స్థలము విషయములో మనస్పర్ధలు వున్నాయి. ఈ విషయములో నంద్యాల సుధాకర్ రెడ్డి ముద్దాయిల పై సివిల్ కోర్టుకు వెళ్ళినాడు. కోర్టు వారు నంద్యాల సుధాకర్



రెడ్డికి అనుకూలంగా తీర్పు ఇచ్చినారు. తరువాత కోర్టు వారు మరియు రెవెన్యూ వారు వచ్చి స్థలమును కొలత వేసి నంద్యాల సుధాకర్ రెడ్డికు హద్దులు చూపించి బండలు పాతించి మృతుడు నంద్యాల సుధాకర్ రెడ్డికు స్థలమును అప్పగించినారు. ముద్దాయిలకు స్థలము లేదని నిర్ధారించినారు. కోర్టు కు వెళ్ళినా, ప్రభుత్వ అదికారులను కలిసినా, ప్రతిసారి మృతుడు నంద్యాల సుధాకర్ రెడ్డికి అనుకూలంగా తీర్పు వస్తున్నందున, ఆ స్థలము ముద్దాయిలకు రావాలంటే సుధాకర్ రెడ్డిని అడ్డుతొలగించుకోవాలని, ఎలాగైనా అతనిని చంపాలని ముద్దాయిలు నిర్ణయించుకొని, పథకం వేసుకున్నారు. పథకం లో భాగముగా, మృతుడు నారాయణపురం రోడ్ లో ఉన్న తన పొలమునకు వచ్చి, వెళ్ళే, సమయము తెలుసుకొని, నలుగురు ముద్దాయిలు ఒక రోజు ముందే రెక్కి నిర్వహించుకొని, పథకము లో భాగముగా 22.03.2025 వ తేదీన సుమారు 06.00 గంటలప్పుడు, మృతుడి యొక్క కదలికలను ముద్దాయి-4 లక్ష్మన్న మిగతా ముగ్గురు ముద్దాయిలకు ఇవ్వగా, సదరు ముగ్గురు ముద్దాయిలు (ఏ -1 నుండి ఏ-3) కలిసి వారి మోటార్ సైకిల్ నంబర్ ఏపీ 39 క్యూ క్యు 3520 హెచ్ఎఫ్ డీలక్స్ పై బొగ్గుల కాలువ, అలుగు వంక చేరుకొని సుధాకర్ రెడ్డి కోసం మాటు వేసి ఉన్నారు. సుమారు ఉదయము 08.00 గంటలకు మృతుడు, మరియు అతని భార్య, పై స్థలమునకు రాగా, ముగ్గురు ముద్దాయిలు పొదలనుండి బయటకు వచ్చి, మోటార్ సైకల్ ను ఆపి సుధాకర్ రెడ్డి భార్య ను ప్రక్కకు నెట్టి , "కొడకా మాకు స్థలము రానివ్వకుండా అడ్డుపడుచున్నావు, నిన్ను చంపితే స్థలము మాది అవుతుంది అని మోటార్ సైకల్ పై వున్న సుధాకర్ రెడ్డిని, తిరుపాలు, శివ, రామస్వామి లు విచాక్షణరహితముగా తన మోటార్ సైకిల్ పై నరకగా, సుధాకర్ రెడ్డి అక్కడే చనిపోయాడు. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు, నంద్యాల ఏఎస్పీ కుమారి మంద. జావళి అల్ఫోన్స్ పర్యవేక్షణలో, 48 గంటలలో ఈ కేసును ఛేదించి, కేసు చేధనలో చురుకుగా వ్యవహరించిన సీఐ శ్రీనివాసుల రెడ్డి, బండి ఆత్మకూరు యస్.ఐ, యం.జగన్ మోహన్, మరియు మహానంది యస్.ఐ రామ్మోహన్ రెడ్డి మరియు సిబ్బంది హెచ్సి-షేక్ షా వలి, టిసిఎస్ అన్వరుళ్ళ, సూర్య నారాయణ, శివానంద్, కిషోర్, అమీర్, హరినాథ్, శేఖర్, దుర్గా ప్రసాద్, నారాయణ స్వామి, సురేష్ బాబు, వెంకట స్వామి, హొామ్ గార్డ్స్ సుభాన్, జనార్ధన్ మరియు శంకర్ లను మరియు ఈ కేసులో ఐటీ కోర్ టీం సభ్యులు మధు మరియు శేఖర్ లను, నంద్యాల ఏ ఎస్ పి కుమారి మంద జావళి అల్ఫోన్స్ అభినంధించి, రివార్డులకు సిఫారసు చేసినారు.

# టి బి వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి.

**-డోన్ ఆర్ డి ఓ నరసింహులు.-సామాజిక వేత్త డోన్ పి. మహమ్మద్ రఫి.-డోన్ శ్రీ సుధా విద్యాలయ స్కూల్ ప్రిన్సిపాల్ బి.ఫర్జానా.**

ఆంధ్ర ప్రగతి డోన్ మార్చి 24:

మార్చి 24 ప్రపంచ టిబి నివారణ దినోత్సవం సందర్భంగా డోన్ పట్టణము లోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయం నందు ఆర్ డి ఓ నరసింహులు అధ్యక్షతన సామాజిక వేత్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో ప్రభుత్వం విడుదల చేసినటువంటి క్షయ నిర్మూలన కరపత్రాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా డోన్ ఆర్ డి ఓ నరసింహులు,సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశం టిబి వ్యాధిని నిర్మూలించడానికి అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో ఉచితంగా పూర్తి స్థాయి లో వైద్యాన్ని అందిస్తుంది. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అలాగే డోన్ పట్టణంలో శ్రీ సుధా విద్యాలయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో స్కూల్ ప్రిన్సిపాల్ బి. ఫర్జానా అద్యక్షతన మార్చి 24 ప్రపంచ టిబి నివారణ దినోత్సవం సందర్భంగా, క్షయ వ్యాధి పై విద్యార్థులకు అవగాహన కల్పించి



కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డోన్ శ్రీ సుధా విద్యాలయ స్కూల్ ప్రిన్సిపాల్ బి.ఫర్జానా,
సామాజికవేత్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ టి బి వ్యాధి పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని తెలిపారు. టిబి (క్షయ )వ్యాధి నివారణ కార్యక్రమాన్ని పటిష్టపరచడానికి భారత ప్రభుత్వం టిబి ని నోటిఫియబుల్ వ్యాధి గా నిర్ధారించారు. మన దేశంలో టిబి వ్యాధిని నిర్మూలించడానికి అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో ఉచితంగా పూర్తి స్థాయి లో వైద్యాన్ని అందిస్తుంది. ఈ విషయాన్ని మన భారతదేశంలోని ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి మనకు తెలిసిన వారందరికి తెలియజేయవలసిన భాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నది. అందరం కలిసి టిబి వ్యాధిని తరిమి కొడదామని డోన్ శ్రీ సుధా విద్యాలయ స్కూల్ ప్రిన్సిపాల్ బి.ఫర్జానా, సామాజికవేత్త పి.మహమ్మద్ రఫి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# విజయవాడలో వినియోగదారుల కమిషన్ అదనపు బెంచ్ ప్రారంభం

## వినియోగదారుడే రాజు... ఎవరికీ భయపడాల్సిన పనిలేదు: మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ మార్చి 24 ఆంధ్ర ప్రగతి :
వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. వినియోగదారులే రాజులని, ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. విజయవాడ నగర పౌర న్యాయస్థాన సముదాయంలో వినియోగదారుల కమిషన్ రెండవ అదనపు బెంచ్ ను మంత్రి ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నాణ్యత లేని వస్తువులు, గడువు ముగిసిన ఉత్పత్తులను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అదనపు బెంచ్ విజయవాడలో వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ఒక వేదికగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. వినియోగదారులకు అవసరమైన సమాచారం అందించడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా వారి హక్కులపై అవగాహన కల్పిస్తామని తెలిపారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వినియోగదారుల ఫోరం కేసుల పరిష్కారంలో దేశంలోనే అగ్రగామిగా ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 1,33,736 వినియోగదారుల కేసులు నమోదయ్యాయని, వాటిలో చాలా వరకు పరిష్కరించామని మంత్రి తెలిపారు. జిల్లా వినియోగదారుల ఫోరంలో రూ. 50 లక్షల వరకు విలువైన కేసులను, రాష్ట్ర ఫోరంలో రూ. 2 కోట్ల వరకు విలువైన కేసులను నమోదు చేసుకోవచ్చని ఆయన వివరించారు.
రాష్ట్రంలో తొలిసారిగా పాఠశాలలు, కళాశాలల్లో డిజిటల్ ప్రచారం నిర్వహిస్తామని, దీని ద్వారా వినియోగదారుల హక్కులపై విస్తృత అవగాహన కల్పిస్తామని మంత్రి వెల్లడించారు. గతంలో మచిలీపట్నం వెళ్లాలంటే వినియోగదారులు ఇబ్బంది పడేవారని, ఇప్పుడు విజయవాడలోనే అదనపు బెంచ్ ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్ గౌర్, అదనపు బెంచ్ ఫోరం ఛైర్మన్ సీహెచ్ కిశోర్, సభ్యురాలు కె. శశికళ,




బెజవాడ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అరిగల శివరామ ప్రసాద్, అధ్యక్షులు కె. చంద్రమౌళి, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు సీహెచ్. అజయ్ కుమార్, బెజవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సోము కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు బెయిల్‌పై విచారించిన కోర్టు



అమరావతి, మార్చి 24 ఆంధ్ర ప్రగతి :
బోరుగడ్డ అనిల్‌పై సోమవారం అనుబంధ పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది. కోర్టు నిర్దేశించిన సమయంలోపు జైలు అధికారుల ముందు ఎందుకు హాజరుకాలేదో వివరణ ఇవ్వాలని బోరుగడ్డను హైకోర్టు ఆదేశించారు. అలాగే తప్పుడు ధృవపత్రం సమర్పించి మధ్యంతర బెయిల్ పొందిన వైనంపై విచారణ నివేదికలను సీల్డ్ కవర్లో కోర్టు ముందు ఉంచాలని పోలీసులకు న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఏపీ హైకోర్టు వారం రోజులకు వాయిదా వేసింది. తన తల్లి ఆరోగ్య సమస్యలతో చెన్నై ఆస్పత్రిలో ఉన్నారని.. తనకు బెయిల్ ఇవ్వాలంటూ గతంలో హైకోర్టులో బోరుగడ్డ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీంతో కోర్టు బోరుగడ్డకు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. అయితే ఈ పిటిషన్ దాఖలు చేసిన సమయంలో గుంటూరుకు చెందిన ఓ డాక్టర్ ఇచ్చిన రిపోర్టును కోర్టుకు సమర్పించారు బోరుగడ్డ. తరువాత ఆ సర్టిఫికెట్‌పై పోలీసులు విచారణ చేయగా, అది ఫేక్ డాక్యుమెంట్‌గా తేలింది. దీంతో బోరుగడ్డ వెంటనే లొంగిపోవాలని, జైలు వద్దకు రావాలని పోలీసులు చెప్పగా అతడు ఆలస్యంగా అక్కడకు చేరుకున్నారు. దీనిపై పోలీసులు ప్రశ్నించగా.. వేర్వేరు కారణాలు చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో బోరుగడ్డపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని పోలీసులు పిటిషన్ దాఖలు చేయగా. అనుబంధ పిటిషన్‌పై ఈరోజు న్యాయస్థానం విచారించింది. నిర్దేశించిన సమయంలోపు ఎందుకు హాజరుకాలేదో వివరణ ఇవ్వాలని అటు బోరుగడ్డ అనిల్‌కు ఆదేశం ఇవ్వడంతో పాటు.. తప్పుడు ధృవపత్రాలు సమర్పించి మధ్యంతర బెయిల్ పొందిన వైనంపై కూడా పూర్తి స్థాయి నివేదికను సీల్డ్ కవర్‌లో అందించాలని పోలీసులను కోర్టు ఆదేశించింది.
..................................

# స్వార్థం కోసమే నా తప్పుడు ఆరోపణలు

## : ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు



అమరావతి, మార్చి 24 ఆంధ్ర ప్రగతి :
మాజీ మంత్రి విడదల రజిని చేసిన వ్యాఖ్యలపై టీడీపీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు స్పందించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తమ ఇంట్లోనూ మహిళలు ఉన్నారని, మావాళ్ళకు ఒక న్యాయం, బయటివారికి ఒక న్యాయం ఉండదని అన్నారు. ఫోన్ డేటా, భూముల విషయాలపై ఆరోపణలు చేశారని, 40 ఏళ్లుగా విజ్ఞాన్ విద్యాసంస్థలు నడుపుతున్నామని, ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఒక్క ప్రాంతంలో తమకు భూమి కావాలని ప్రభుత్వాన్ని అడగలేదన్నారు. అమరావతిలో అనేక విద్యాసంస్థలు భూమికోసం దరఖాస్తు చేసుకున్నాయని, తమ వైపు నుంచి ఇప్పటి వరకు ఎలాంటి దరఖాస్తు చేయలేదని శ్రీకృష్ణదేవరాయలు స్పష్టం చేశారు. 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వేలం వేస్తే మిగతా వారితో పాటు పాల్గొని అధిక ధర చెల్లించి భూమిని పొందామని తెలిపారు. ఇదంతా రజినీతో ఎవరు మాట్లాడించారో తనకు బాగా తెలుసునని అన్నారు. ఒకరిని విమర్శించే ముందు వివరాలు తెలుసుకోవాలని నిజాలు తెలుసుకోకుండా మాట్లాడితే నవ్వులపాలవుతారని అన్నారు. విడదల రజిని మాదిరిగా అబద్ధాలు చెప్పలేనన్నారు. రజినీ తన స్వార్థం కోసం అధికారులను బెదిరించి డబ్బులు లాక్కున్నారని ఆమెపై ఫిర్యాదులు ఉన్నాయన్నారు. పోతారం భాషా, ఎంపీపీ శంకర్ రావు, ముత్తా వాసు, గోల్డ్ శ్రీను, మున్నంగి, అబ్బాస్ ఖాన్, నాగయ్య, ఇలా చాలా మంది దగ్గర రజనీ డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వలేదన్నారు. పది రోజుల క్రితం ఒక మధ్యవర్తిని తన దగ్గరికి పంపించి ఈ కేసును ఆపమని రాయబారం నడిపిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. ఆ స్టోన్ క్రషర్స్‌కు డబ్బులు తిరిగి ఇచ్చేస్తానని చెప్పిన మాట నిజం కాదా.. తప్పులు చేసి, ఇప్పుడు రెడ్ బుక్ రాజ్యాంగం అంటే ఎలా అని ప్రశ్నించారు.

# పోలీసుల విచారణకు హాజరైన యాంకర్ శ్యామల



హైదరాబాద్ మార్చి 24 ఆంధ్ర ప్రగతి :బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేసినందుకు పలువురి యూట్యూబర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యాంకర్ శ్యామల న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు శ్యామల. అయితే విచారణకు వచ్చిన యాంకర్ నుంచి పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ఒక సామాజిక కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాంకర్ శ్యామలపై పంజాగుట్ట పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణకు రావాల్సిందిగా గతంలో పోలీసులు ఒకసారి నోటీసులు ఇచ్చారు. ఆ నోటీసులకు ఆమె స్పందించలేదు. ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో పిటిషన్ వేశారు. అలాగే క్వాష్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు.. ఆమెకు ముందస్తు బెయిల్ ఇచ్చారు. శ్యామలను అరెస్టు చేయవద్దని, నోటీసులు ఇచ్చి విచారించాలని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. అలాగే సోమవారం పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని హైకోర్టు చెప్పిన నేపథ్యంలో ఉదయమే శ్యామల విచారణకు వచ్చారు

# ఎంఎంటిఎస్‌లో యువతిపై అత్యాచారయత్నం

**రైలు బోగీలో ఒంటరిగా ఉన్నయువతిపై**
**అఘాయిత్యంచేయబోయిన దుండగుడు**
**తప్పించుకునేందుకురైల్లోంచి దూకిన**
**యువతి,తీవ్రగాయాలు**
**దుండగుడిగుర్తింపు త్వరలో పట్టుకుంటామని**
**పోలీసులప్రకటన**




**హైదరాబాద్** మార్చి 24 ఆంధ్ర ప్రగతి :సికింద్రాబాద్ రై ల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. ఎంఎంఎటిఎస్ రైలులో ప్రయాణిస్తున్న యువతిపై ఓ ఆగంతకుడు అత్యాచార యత్నాని కి పాల్పడ్డాడు. అనంతరపురం జిల్లాకు చెందిన యువతి మేడ్చల్ సమీపంలో వసతి గృహంలో ఉంటూ అక్కడే ప్రైవేటు ఉద్యోగం చేస్తోంది. ఈ నెల 22వ తేదీన సెల్‌ఫోన్‌ను రిపేరు చేయించుకోవడానికి సికింద్రాబాద్‌కు వచ్చింది. తన పని పూ ర్తి చేసుకున్న అనంతరం శనివారం రాత్రి 7.20 గంటలకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఎంఎంటిఎస్ రైలులో మేడ్చల్‌కు తిరుగు ప్రయాణమైంది. మహిళ బోగిలో ఎక్కిన ఆ యువతితోపాటు మరో ఇద్దరు యువతులు ఉన్నారు. వారు మార్గమధ్యలో అల్వాల్ రైల్వే స్టేషన్‌లో దిగిపోయారు. దీంతో మహిళా బోగిలో యువతి ఒంటరిగా ఉండటాన్ని గమనించిన ఆగంతకుడు ఆమెపై బలత్కారం చేయడానికి యత్నించారు. అతని నుంచి తప్పించుకునే క్రమంలో యువతి నడుస్తున్న రైలులోంచి బయటకు దూకేసింది. దీంతో ఆ యువతికి తలకు బలమైన గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఆమె కాలు విరిగి ముఖం, తలపైన గాయాలై అచేతనంగా పడిపోయింది. స్థానికులు 108 ద్వారా పోలీసులకు సమాచారం అందించడంతో చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. రైల్వే పోలీసులు, స్థానిక పోలీసులతో కలిసి నిందితుడి కోసం 4 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నారు.
సిసి ఫుటేజి ఆధారంగా ఇప్పటికే నిందితున్ని గుర్తించిన పోలీసులు అతన్ని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు రైల్వే ఎస్పి చందనదీప్తి తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా త్వరలోనే నిందుతున్ని అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. ఎస్పి చందన దీప్తి తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 22వ తేదీ రాత్రి 8.30 గంటల సమయంలో ఈ ఘటన జరిగిందని తర్వాత రోజున బాధితురాలు ఫిర్యాదు చేసిందని ఈ క్రమంలో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మేడ్చల్ జిల్లా గుండ్ల పోచమ్మ రైల్వే స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగిందని తెలిపారు. రాత్రి 7.20 గంటల సమయంలో సికింద్రాబాద్ ఎంఎంటిఎస్ రైలులో మహిళబోగిలో ప్రయాణిస్తుండగా 8.30 గంటల సమయంలో మేడ్చెల్‌కు దగ్గరలో బోగిలో ఒంటరిగా ఉన్న ఆమెపై ఓ ఆగంతకుడు ఆమె చేయి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా తన రూంకు రావాలని బలవంతం చేశాడు. అతన్ని తప్పించుకునే క్రమంలో గుండ్లపోచమ్మ రైల్వేస్టేషన్ సమీపంలో నడుస్తున్న రైలు నుంచి ఫోన్‌లో మాట్లాడుతూ కిందకు దూకేసిందన్నారు. 108 ద్వారా సమాచారం మేరకు యువతిని గాంధీ ఆసుపత్రికి తరలించడం జరిగిందని, గాయాల పాలైన యువతి ఆరోగ్యం నిలకలడగా ఉందని ఆమె తెలిపారు. నిందితున్ని త్వరలోనే పట్టుకుంటామన్నారు. కాగా మెరుగైన వైద్యం కోసం బాధితురాలిని సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు.

**మహిళలకు భద్రత కరువు : బిఆర్ఎస్**
కాగా ఎంఎంటిఎస్ రైలులో యువతిపై అత్యాచార యత్నాన్ని పలువురు ప్రజాప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. సోమవారం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతిని మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు పలువురు నేతలు పరామర్శించారు. బాధితురాలికి మద్దతుగా బిఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున గాంధీ ఆసుపత్రికి తరలివచ్చారు. జిఆర్‌పి ఎస్‌పి చందనదీప్తి యువతిని పరామర్శించారు. మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందన్నారు. బాధితురాలికి అండగా ఉంటామన్నారు. లైంగిక దాడికి యత్నించిన దుండగున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని , ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంఎల్‌సి కవిత ఫోన్‌లో చందనదీప్తితో మాట్లాడి యువతి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకున్నారు. యువతిపై జరిగిన ఘటన తీవ్రంగా కలచివేసిందని నిందితున్ని కఠినంగా శిక్షించాలన్నారు.


# బెట్టింగ్ యాప్‌ల ఓనర్లకు ఉచ్చు




హైదరాబాద్ మార్చి 24 ఆంధ్ర ప్రగతి :
బెట్టింగ్ యాప్స్ కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ కేసు విచారణలో పోలీసులు రూటు మార్చినట్లు సమాచారం అందుతోంది. తాజాగా బెట్టింగ్ యాప్ నిర్వాహకులు, బెట్టింగ్ యాప్ కంపెనీలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. వారిని ప్రధాన నిందితులుగా చేర్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా యజమానులను టార్గెట్ చేసి చర్యలు చేపట్టిన పోలీసులు మొత్తం 19 మంది యాప్ ఓనర్ల పైన కేసులు నమోదు చేశారు. జంగిల్ రమ్మీ డాట్ కాం, ఎ 23, యోలో 247 ఫెయిర్ ప్లే, జీత్ విన్, వి బుక్, తాజ్ 77, ధని బుక్ 365, వి వి బుక్, మామ 247, ఎస్ 365 జై 365, తెలుగు 365, జెట్ ఎక్స్, పరి మ్యాచ్, తాజ్ 777 బుక్, ఆంధ్ర 365 యజమానుల పైన కేసులను నమోదు అయ్యాయి. ఇక ఇల్లీగల్ బెట్టింగుకు నిర్వాహకులే బాధ్యులని ప్రాథమిక ఆధారాలను పోలీసులు సేకరించారు. ఈ కేసులో వారిని కూడా నిందితులుగా చేర్చి మియాపూర్ కో ర్టు లో మెమో దాఖలు చేశారు. ఈ కేసులో యాప్‌ల యజమానుల ను కూడా విచారించాలని పోలీసులు భావిస్తున్నారు. బెట్టింగ్ యా ప్స్ ప్రమోషన్ చేసిన వాళ్ళ స్టేట్మెంట్ రికార్డు చేస్తున్న పోలీసులుఈ బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ చేసిన వారిని చార్జిషీట్లో సాక్షులుగా చే ర్చే అవకాశం ఉందని తెలు స్తోంది. ఏదేమైనా ఈ బెట్టింగ్ యాప్స్ కేసులో ఇప్పుడు యాప్‌ల యజమానుల మెడకు గట్టిగానే ఉచ్చు బిగుస్తోంది. ఇకపై బెట్టిగ్ యాప్ కంపెనీలపైనే చర్యలుంటాయట. లింక్ డౌన్‌లోడ్ చేసుకోండి, ఆడండి.. లక్షలు గెలుచుకోం డి అం టూ బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేసిన, విప రీతంగా ప్రచా రం క ల్పించి సెలబ్రిటీలు మాత్రం ఈ కేసుల్లో కేవలం సాక్షులేనట. బె ట్టింగ్ యాప్ కేసులో వాటిని ప్రమోట్ చేసిన ప్రముఖులం తా ఇక పై సాక్షులుగా మారబోతున్నారట. అలా సాక్షులుగా మారితే అలా వచ్చి, ఇలా సాక్ష్యం చెప్పి వెళ్లిపోతారంతే. ఇక సీన్ అంతా బెట్టింగ్ యాప్ కంపెనీలపై నడుస్తుంది. చర్యలన్నీ వారిపైనే ఉండబోతున్నాయట. ఇప్పటికే, ఈ బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోషన్ చేసినటువంటి కేసులో మొత్తం 11 మంది పైన మొదట కేసులు నమోదు చేసిన పంజాగుట్ట పోలీసులు వారికి నోటీసులు ఇచ్చి వారిని విచారిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ కేసులో పోలీసుల విచారణ ఆ తర్వాత మియాపూర్ పోలీస్ స్టేషన్లో కూడా విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రణీత, నేహా శర్మతో సహా మొత్తం 25 మంది పైన పోలీసులు కేసు నమోదు చేశారు. 'ఇదే సమయంలో కొందరు నందమూరి బాలకృష్ణ ,ప్రభాస్ ,గోపీచంద్ తదితరులపైన కూడా బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ చేసినట్టు ఫిర్యాదులు చేశారు. ఇక ఈ కేసులో ఇప్పటికే నోటీసులు ఇచ్చి సెలబ్రిటీలను పంజాగుట్ట పోలీసులు విచారణ చేస్తున్నారు. తాజాగా సోమవారం యాంకర్ శ్యామల విచారణకు హాజరయ్యారు. మీడియాతో మాట్లాడుతూ బెట్టింగ్ మోసానికి పాల్పడిన వారిని పట్టుకునేందుకు పూర్తిగా సహకరిస్తామన్నారు. ఈ మాటల వెనుక పరమార్థం కూడా అదేనట. అయితే ఇలా బెట్టింగ్ కేసులో సెలబ్రిటీలను సాక్షులుగా మార్చడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కేసుపై కెఎపాల్ తన స్టైల్‌లో రియాక్ట య్యారు. 72 గంటల్లోపు ఆ సెలబ్రిటీలను అరెస్ట్ చేయకపోతే సుప్రీం కోర్టుకు సైతం వెళ్తానంటున్నారు. బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేసి, 980 మంది ప్రాణాలు తీసి, ఇప్పుడు క్షమించండి అంటే కుదరదు. బెట్టింగ్ ప్రమోషన్‌లో సంపాదించిన కోట్ల రూపాయలు ప్రజలకు పంచాలని డిమాం డ్ చేస్తున్నారు. ఇలా మొత్తానికి సెలబ్రిటీల మెడకు చుట్టుకుందనుకున్న బెట్టింగ్ ప్రమోషన్ కేసులో ఏం జరిగిందో ఏమోకానీ ఫోకస్ ఇప్పుడు సంస్థలపైకి మళ్లింది.

# అమెరికాలో తెలుగు యువకుడి దారుణం

## ఉద్యోగం పోవడంతో యువకుడి ఆత్మహత్య



విజయవాడ,మార్చి 24 ఆంధ్ర ప్రగతి :అమెరికాలో ఉంటూ ఉద్యోగం పోయిందనే బాధతో, ఆర్థిక ఇబ్బందులతో ఓ తెలుగు యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని మృతదేహాన్ని స్వదేశంకు తీసుకువచ్చేందుకు విరాళాలు కావాలని అతని సోదరుడు పెట్టిన పోస్టుతో ఈ విషయం బయటకు వచ్చింది. కృష్ణ జిల్లా గుడివాడ రూరల్ దొండపాడుకు చెందిన అభిషేక్ కొల్లి, అతని సొందరుడు అరవింద్‌తో కలిసి పదేళ్ల క్రితం అమెరికా వెళ్లి అక్కడ ఉద్యోగం చేస్తున్నారు. ఏడాది కిందట అతనికి వివాహం జరిగింది. భార్యతో కలిసి అరిజోనా రాష్ట్రం ఫీనిక్స్‌లో ఉంటున్నాడు. అయితే ఇటీవల కాలంలో అభిషేక్ ఉద్యోగం పోయింది. దీంతో ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి. ఆ ఇబ్బందులు తట్టుకోలేక.. డిప్రెషన్‌లోకి వెళ్లిన అతను శనివారం ఇంటి నుంచి వెళ్లి మళ్లీ తిరిగి రాలేదు. దీంతో అభిషేక్ భార్య ఆందోళన చెంది.. చుట్టుపక్కల వాళ్లకు సమాచారం ఇచ్చింది. దీంతో అంతా కలిసి గాలించారు. ఈ క్రమంలో పోలీసులు ఫిర్యాదు చేయడంతో వాళ్లు, వాలంటీర్లతో చుట్టుపక్కల అంతా గాలించారు. చివరకు అభిషేక్ మరణాన్ని అతని సోదరుడు అరవింద్ ధృవీకరించాడు. తన సోదరుడు అభిషేక్ మృతదేహాన్ని ఇండియా తీసుకుపోయేందుకు అరవింద్ గో ఫండ్ మీలో విరాళాలు సేకరిస్తున్నాడు.
------------

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక


# ఢిల్లీ క్యాపిటల్స్
# అదిరే బోణీ

## అశుతోష్, విప్రజ్ మెరుపు ఇన్నింగ్స్

### లఖ్‌నవూపై ఉత్కంఠ విజయం
### పూరన్, మార్ష్ అర్ధ సెంచరీలు





ఢిల్లీ ముందు 210 పరుగుల లక్ష్యం.. తొలి ఓవర్‌లోనే రెండు వికెట్లు ఫట్.. ఓ దశలో స్కోరు 65/5. ఇంకేం.. లఖ్‌నవూ విజయం నల్లేరుపై నడకే అనుకున్నారంతా. కానీ మిడిలార్డర్ పట్టు వదల్లేదు. ఆశలు లేని స్థితిలో అరంగేట్ర బ్యాటర్ విప్రజ్ నిగమ్ అనూహ్య ఆటతీరుతో ఢిల్లీ అనూహ్యంగా పోటీలోకొచ్చింది. కీలక దశలో అతను నిష్క్రమించినా చివర్లో అశుతోష్ విధ్వంసానికి విశాఖ స్టేడియం హోరెత్తింది. దీంతో ఆఖరి ఓవర్‌లో మరో మూడు బంతులుండగానే మ్యాచ్‌కు ఢిల్లీ అద్భుతమైన ముగింపునిచ్చింది. అటు లఖ్‌నవూకు మాత్రం నిరాశే మిగిలింది.


విశాఖపట్నం: ఐపీఎల్-18లో ఢిల్లీ క్యాపిటల్స్ అదిరే బోణీ చేసింది. సోమవారం సాగర తీరాన అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌పై వికెట్ తేడాతో ఢిల్లీ నెగ్గింది. చివర్లో ఇరు జట్ల మధ్య విజయం దోబూచులాడినా అశుతోష్ శర్మ (31 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 66 నాటౌట్) తుదికంటా నిలిచి ఢిల్లీని గట్టెక్కించాడు. అతడికి విప్రజ్ నిగమ్ (15 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 39), స్టబ్స్ (22 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లతో 34) సహకరించారు. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ 20 ఓవర్లలో 8 వికెట్లకు 209 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (30 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్సర్లతో 75), మిచెల్ మార్ష్ (36 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సర్లతో 72) తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నారు. స్టార్క్‌కు మూడు, కుల్దీపనకు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో ఢిల్లీ 19.3 ఓవర్లలో 9 వికెట్లకు 211 పరుగులు చేసి నెగ్గింది. శార్దూల్, సిద్దార్థ్, దిగ్వేష్, బిష్ణోయ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా అశుతోష్ నిలిచాడు. కాగా, ఐపీఎల్‌లో ఢిల్లీకిదే అత్యధిక ఛేదన కావడం విశేషం.

దంచేసిన 'మిడిల్': భారీ ఛేదనలో ఢిల్లీని ఓటమి అంచుల నుంచి మిడిలార్డర్ బ్యాటర్లు విజయతీరాలకు చేర్చారు. విప్రజ్, అశుతోష్ అదుర్స్ ఆటతీరుతో ఎల్ఎస్‌జీ బౌలర్లను ఆడేసుకున్నారు. అయితే తొలి ఓవర్‌లోనే ఓపెనర్ మెక్‌గుర్క్ (1), అభిషేక్ పోరెల్ (0)లను పేసర్ శార్దూల్ పెవిలియన్‌కు చేర్చాడు. తర్వాతి ఓవర్‌లోనే సమీర్ రిజ్వీ (4)ని స్పిన్నర్ సిద్దార్థ్ అవుట్ చేయడంతో 7 పరుగులకు ఢిల్లీ మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో అక్షర్ (22), డుప్లెసి (29) నాలుగో వికెట్‌కు 43 పరుగులు జత చేశారు. స్వల్ప వ్యవధిలోనే ఈ ఇద్దరూ పెవిలియన్‌కు చేరడంతో 65/5 స్కోరుతో ఢిల్లీ మరింత ఇబ్బందుల్లో పడింది. కానీ ఆ తర్వాత బ్యాటర్లు ఎదురుదాడికి దిగి లఖ్‌నవూకు ఓటమి భయాన్ని రుచి చూపించారు. ముందుగా స్టబ్స్ భారీ షాట్లతో చెలరేగి ఆరో వికెట్‌కు అశుతోషతో కలిసి 48 పరుగులు జత చేశాడు. 13వ ఓవర్‌లో స్టబ్స్ రెండు సిక్సర్లు బాది వెంటనే అవుటయ్యాడు. అనంతరం అశుతోషకు జత కలిసిన విప్రజ్ అనూహ్య రీతిలో చెలరేగాడు. ప్రతీ బంతిని బాదేస్తూ వేగంగా పరుగులు రాబట్టాడు. 14వ ఓవర్‌లో 4,4,6తో 17 రన్స్ అందించాడు. 16వ ఓవర్‌లో అశుతోష్ 6,4.. విప్రజ్ 4,4తో 20 రన్స్ వచ్చాయి. దీంతో ఒక్కసారిగా లఖ్‌నవూ శిబిరంలో ఆందోళన నెలకొంది. అయితే 4 ఓవర్లలో 42 పరుగులు కావాల్సి ఉన్న దశలో విప్రజ్ వెనుదిరగడంతో లఖ్‌నవూ పోటీలోకొచ్చింది. కానీ అశుతోష్ 18వ ఓవర్‌లో 6,4,6తో 17 రన్స్ అందించడంతో మళ్లీ సీన్ మారింది. 19వ ఓవర్‌లో కుల్దీప్ (5) రనౌటైనా అశుతోష్ 6,4తో 16 రన్స్ వచ్చాయి. ఇక ఆరు బంతుల్లో ఆరు పరుగులు కావాల్సిన వేళ అశుతోష్ సిక్సర్‌తో మ్యాచ్‌ను ముగించాడు.

ఆరంభం బాగున్నా..: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ ఆరంభంలో మెరుపు బ్యాటింగ్ కనబర్చగా.. డెత్ ఓవర్లలో తడబడింది. ఓపెనర్ మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్‌ల విధ్వంసానికి 250o స్కోరు ఖాయమనుకున్న చోట అతికష్టంగా 200 రన్స్ చేరగలిగింది. మూడో ఓవర్‌లోనే మార్ష్ 6,4,6,4తో పేసర్ స్టార్క్‌కు చుక్కలు చూపించాడు. మరో ఓపెనర్ మార్‌క్రమ్ (15) ఐదో ఓవర్‌లో వెనుదిరిగినా.. పవర్‌ప్లేలో జట్టు 64/1 స్కోరుతో నిలిచింది. అటు 21 బంతుల్లోనే మార్ష్ హాఫ్ సెంచరీ పూర్తయ్యింది. ఇక వన్‌డౌన్‌లో బరిలోకి దిగిన పూరన్ సైతం ఎదురుదాడికి దిగి ఏడో ఓవర్‌లో మూడు సిక్సర్లతో చెలరేగాడు. అయితే అతడి సులువైన క్యాచ్‌ను రిజ్వీ వదిలేశాడు. ఈ ఓవర్‌లో 25 పరుగులు రావడం విశేషం. ఈ ఇద్దరి దూకుడుతో లఖ్‌నవూ జట్టు పదో ఓవర్‌లోనే 108 రన్స్ సాధించింది. అయితే 12వ ఓవర్‌లో మార్ష్ క్యాచ్‌ను లాంగాన్‌లో స్టబ్స్ పట్టేయడంతో రెండో వికెట్‌కు 87 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అటు పూరన్ మాత్రం తర్వాతి ఓవర్‌లోనే వరుసగా 6,6,6,6,4తో ఏకంగా 28 పరుగులు రాబట్టాడు. అలాగే 24 బంతుల్లోనే అతడి హాఫ్ సెంచరీ పూర్తయ్యింది. అయితే పంత్ లఖ్‌నవూ అరంగేట్రం డకౌట్‌తో ముగిసింది. లీగ్‌లోనే అత్యంత ఖరీదైన ఈ ఆటగాడిని 14వ ఓవర్‌లో కుల్దీప్ దెబ్బతీశాడు. ఆ వెంటనే ప్రమాదకర పూరన్‌ను స్టార్క్ బౌల్డ్ చేయడంతో లఖ్‌నవూ బ్యాటింగ్ లయ తప్పింది. చివరి ఐదు ఓవర్లలో 39 పరుగులే చేసి నాలుగు వికెట్లు కోల్పోయింది. ఇందులో ఆఖరి ఓవర్‌లోనే మిల్లర్ (27 నాటౌట్) రెండు సిక్సర్లతో 15 రన్స్ ఉండడం గమనార్హం.

# ఖలీల్‌పై టాంపరింగ్ ఆరోపణలు

### సోషల్ మీడియాలో వీడియో హల్చల్



2025 ఐపీఎల్‌లో బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు కలకలం సృష్టిస్తున్నాయి. చెపాక్ వేదికగా ఆదివారం ముంబయితో జరిగిన మ్యాచ్‌లో చెన్నై బౌలర్ ఖలీల్ అహ్మద్ బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడ్డాడంటూ క్రికెట్ ఫ్యాన్స్ ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అందులో ఖలీల్ అహ్మద్ తన జేబులో నుంచి ఏదో తీసి చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు ఇచ్చినట్లు కనిపిస్తోంది. దీంతో రుతురాజ్- ఖలీల్ బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారని క్రికెట్ ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు. ఈ బాల్ ట్యాంపరింగ్ అంశం సోషల్ మీడియాను కుదిపేస్తోంది. చెన్నై సూపర్ కింగ్స్ బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడిందని, అందుకే ఆ జట్టును బ్యాన్ చేయాలంటూ కొందరు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఫిక్సర్లను ఐపీఎల్ నుంచి శాశ్వతంగా నిషేధించాలని పోస్టులు పెడుతున్నారు. ఈ వీడియో పెద్ద చర్చకు దారి తీసింది. అసలు వాళ్లిద్దరి మధ్య జరిగిన సంభాషణ ఏంటా అని చర్చించుకుంటున్నారు. అయితే ఖలీల్ తన జేబులోంచి చిన్న అట్ట ముక్కలాంటిది రుతురాజ్‌కు ఇచ్చి ఉంటాడని ఆరోపిస్తున్నారు. అలా అట్టముక్కతో బంతిపై రుద్దితే స్వింగ్ చేసే బౌలర్లకు ఆ బంతి బాగా సహకరిస్తుందని అంటున్నారు. ఏది ఏమైనా ఈ వీడియో మాత్రం ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. దీంతో ఈ బాల్ ట్యాంపరింగ్ అంశంపై బీసీసీఐ దర్యాప్తు చేయాలని కోరుతున్నారు.
..

# మ్యాచ్ మధ్యలో తమిమ్ ఇక్బాల్‌కు గుండెపోటు

### హుటాహుటిన ఆసుపత్రికి తరలింపు





బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఢాకా ప్రీమియర్ డివిజన్ క్రికెట్ లీగ్ మ్యాచ్‌లో అతడు రెండుసార్లు గుండెపోటుకు గురయ్యాడు. దీంతో తమిమ్‌ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం తమీమ్ పరిస్థితి సీరియస్‌గానే ఉందట. అతడికి వెంటిలేటర్‌పై ట్రీట్‌మెంట్ అందిస్తున్నట్లు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చీఫ్ ఫిజీషియన్ దేబాశీష్ చౌధురి వెల్లడించారు. ఢాకా ప్రీమియర్ లీగ్‌లో భాగంగా సోమవారం మహమ్మదన్ స్పోర్టింగ్ క్లబ్-షినెపుకర్ క్రికెట్ క్లబ్ జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. ఈ లీగ్‌లో తమిమ్ మహమ్మగన్ క్లబ్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలో తమీమ్ టాస్ కోసం మైదానంలోకి వచ్చాడు. మరికాసేపట్లో మ్యాచ్ ప్రారంభం అవుతుందనగా, అతడికి సడెన్‌గా ఛాతీలో నొప్పి వచ్చింది. దీంతో స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించి పరీక్షించగా స్వల్ప గుండెపోటుగా గుర్తించారు. గుండెపోటు అని తేలడం వల్ల తమిమ్‌ను ఢాకా తరలించేందుకు హెలికాప్టర్ ఏర్పాటుచేశారు. కానీ, హెలిప్యాడ్‌కు వెళ్తుండగా మరోసారి హార్ట్ ఎటాక్‌కు గురయ్యాడు. దీంతో తిరిగి అదే ఆసుపత్రికి తీసుకొచ్చారు. ప్రస్తుతం అతడికి వైద్యులు చికిత్స అందిస్తున్నారని దేబాశీష్ వెల్లడించారు. అటు తమిమ్ ఆరోగ్యంపై అభిమానులు ఆందోళన చెందుతున్నారు. అతడు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు.

# కెనరాబ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్‌కె మజుందార్



బెంగళూరు : కెనరాబ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్‌కె మజుందార్ (56) సోమవారం బాధ్యతలు చేపట్టారు. మజుందార్ చార్టెర్డ్ అకౌంటెంట్, కాస్ట్ అకౌంటెంట్స్ విభాగంలో ప్రత్యేక అర్హతలు కలిగి ఉన్నారు. బ్యాంకింగ్ రంగంలోనూ సుదీర్ఘకాలం సేవలందించారు. 2000 నుంచి కెనరాబ్యాంకుతో సంబంధాలు కలిగి ఉన్నారు. సుదీర్ఘమైన కెరీర్‌లో వివిధ హోదాలలో ఆయన సేవలందించారు. ఆయన నాయకత్వంలో కెనరాబ్యాంకు మరిన్ని రంగాలలో రాణించనుందని బ్యాంకు ఒక ప్రకటనలో పేర్కొంది.

### ఒకే రీఛార్జ్‌తో ముగ్గురికి ఉపయోగం..

# సరికొత్త ప్లాన్ ప్రవేశపెట్టిన బీఎస్ఎన్ఎల్

భారత టెలికాం రంగంలో ఆయా కంపెనీల మధ్య పోటీ క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలో ప్రధానంగా ప్రభుత్వ సంస్థ %దీూచీూ% వినియోగదారులను ఆకట్టుకునేందుకు ప్రత్యేక ఆఫర్లను ప్రకటిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా, బీఎస్ఎన్ఎల్ కొత్త ఫ్యామిలీ ప్లాన్‌ను అనౌన్స్ చేసింది. దీని స్పెషల్ ఏంటంటే ఒకే రీఛార్జ్‌తో ముగ్గురు కుటుంబ సభ్యులు సేవలను పొందవచ్చు. ఈ ప్లాన్ అన్ని పోస్ట్‌పెయిడ్ వినియోగదారుల కోసం అమల్లో ఉంటుందని కంపెనీ తెలిపింది. దీంతో కొత్తగా ప్రవేశపెట్టిన రూ.999 ఫ్యామిలీ ప్లాన్, వినియోగదారుల ఆదరణను క్రమంగా పెంచుకుంటోంది. ఈ ప్లాన్ ద్వారా ఒక వ్యక్తి రీఛార్జ్ చేసుకుంటే, మరో ఇద్దరు కూడా దీని సేవలను పొందవచ్చు. ఈ విధంగా, ముగ్గురు కుటుంబ సభ్యులు ఒకే ధరకు సేవలను వినియోగించుకోవచ్చు. ప్రత్యేకంగా ఈ ప్లాన్ ద్వారా వ్యక్తిగత ప్లాన్‌ల అవసరాన్ని తొలగించి, కుటుంబంలో ఉన్న వారందరికీ సమానమైన సేవలు అందించడం సాధ్యమవుతుంది.




బీఎస్ఎన్ఎల్ ఫ్యామిలీ ప్లాన్ ప్రత్యేకత ఏమిటంటే, ఇది మూడు వేర్వేరు కనెక్షన్‌లను ఒకే రీఛార్జ్‌తో అనుసంధానం చేసుకోవచ్చు. దీంతో, వేర్వేరు వ్యక్తుల కోసం ప్రత్యేక రీఛార్జ్‌లు చేయాల్సిన అవసరం కూడా ఉండదు. ఒకే ప్లాన్‌లో ముగ్గురు కుటుంబ సభ్యులు సేవలను పొందవచ్చు. ఆ క్రమంలో ప్రతి యూజర్‌కు సొంతంగా 75%+దీ% డేటా, రోజు 100 ఉచిత %బామీూ%లు, అపరిమిత ఉచిత కాలింగ్ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. రూ.999 ఫ్యామిలీ ప్లాన్‌లో భాగంగా ప్రతి వినియోగదారునికి 75%+దీ% డేటా కేటాయించబడుతుంది. అంటే ఇది మొత్తం ముగ్గురికి కలిపి 300%+దీ% డేటా లభిస్తుంది. ముఖ్యంగా కుటుంబ సభ్యులు ఒకేసారి వాడటానికి, అలాగే, ప్రతి యూజర్‌కు రోజుకు 100 ఉచిత %బామీూ%లు లభిస్తాయి.

ఈ ప్లాన్ మరో ముఖ్యమైన ప్రయోజనం ఏంటంటే అపరిమిత ఉచిత కాలింగ్. ఇది ప్రాథమిక వినియోగదారుకు మాత్రమే కాకుండా, కనెక్ట్ చేయబడిన ఇతర నంబర్లకు కూడా అపరిమిత ఉచిత కాలింగ్ సేవలను అందిస్తుంది. ప్రత్యేకంగా బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు ఏ రకమైన ఫోన్ బిల్లు లేకుండా కాలింగ్ చేసుకోవడానికి ఛాన్స్ ఉంటుంది. ఇది ప్రధానంగా టెలికాం ఖర్చులను తగ్గించుకోవాలనుకునే కుటుంబాలకు మంచి ఎంపికగా ఉంటుంది.

# క్రికెటర్ పై హర్భజన్ సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు

### ప్యానెల్ నుంచి తప్పించాలని డిమాండ్



ఐపీఎల్ 2025లో కొత్త వివాదం తలెత్తింది. సీఎస్కే - ముంబయి మ్యాచులో కామెంటేటర్ గా వ్యవహరించిన టీమిండియా మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారీ తీశాయి. భజ్జీ జాత్యహంకార వ్యాఖ్యలు చేశాడని క్రికెట్ అభిమానులు ఆరోపిస్తూ.. అతడిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. అతడిని కామెంటేటరీ ప్యానెల్ నుంచి తప్పించాలని డిమాండ్లు చేస్తున్నారు. గత కొద్ది కాలంగా ఆటకు దూరంగా ఇంగ్లాండ్ స్టార్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్.. ఐపీఎల్ తాజా సీజన్ లో అడుగుపెట్టాడు. అయితే ఈ రాజస్థాన్ బౌలర్.. సన్‌రైజర్స్ బ్యాటర్ల దెబ్బకు విలవిలలాడాడు. నాలుగు ఓవర్ల ఫుల్ స్పెల్ వేసిన అతడు.. తొలి ఓవర్ లోనే 23 పరుగులు సమర్పించుకున్నాడు. ఆ తర్వాత 12, 22,23.. ఇలా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. తద్వారా 76 పరుగులతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చెత్త గణాంకాలు నమోదు చేశాడు. దీంతో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్ పై విమర్శలు వచ్చాయి. అయితే ఇదే సమయంలో జోఫ్రా అర్చర్ బౌలింగ్ ను ఉద్దేశిస్తూ మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కాంట్రవర్సీ కామెంట్స్ చేశాడు. మ్యాచ్ సమయంలో ఆర్చర్‌ను 'కాలీ ట్యాక్సీ'తో పోల్చాడు. లండన్‌లో కాలీ (బ్లాక్ కలర్) ట్యాక్సీల మీటర్లలాగా.. ఆర్చర్ మీటర్ కూడా ఈ రోజు పెరిగిపోతోంది అని కాస్త ఘాటు వ్యాఖ్యలు చేశాడు. దీంతో ఈ కామెంట్స్ వివాదాస్పదంగా మారింది. ఇది విన్న క్రికెట్ అభిమానులు.. భజ్జీ జాత్యహంకార వ్యాఖ్యలు చేశాడని ఆరోపిస్తున్నారు. కామెంట్రీ ప్యానెల్ నుంచి హర్భజన్‌ను సస్పెండ్ చేయాలని అంటున్నారు. చూడాలి మరి ఈ ఆరోపణలపై హర్భజన్ సింగ్ ఎలా స్పందిస్తాడో..

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# వీటీ15పై వరుణ్‌తేజ్ ఆశలు

## హార్రర్, కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో మూవీ




టాలీవుడ్ యాక్టర్ వరుణ్ తేజ్ నటిస్తోన్న తాజా చిత్రం వీటీ15. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే కొరియన్ కనకరాజు (వీటీ15 వర్కింగ్ టైటిల్) ఫస్ట్ లుక్ షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఇండో-కొరియన్ హార్రర్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్. ఈ మూవీ సోమవారం పూజా కార్యక్రమాలతో హైదరాబాద్‌లో ఘనంగా మొదలైంది. మేర్లపాక గాంధీ, క్రిష్, హీరోయిన్ రితికానాయక్ ఇతర టీం మెంబర్స్ సమక్షంలో ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ చిత్రాన్ని టాప్ ప్రొడక్షన్ హౌస్ యూవీ క్రియేషన్స్ ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ తెరకెక్కిస్తోంది. మేర్లపాక గాంధీ వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో డైరెక్టర్‌గా మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. ఈ డైరెక్టర్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. కాగా వీటీ 15 ఫస్ట్ లుక్‌లో డ్రాగన్ డిజైన్ ఉన్న జాడిపై కోడ్ లాంగ్వేజ్‌తో ఉన్న క్లాత్ మంటలు అంటుకొని అనుమానాస్పదంగా కనిపిస్తుండగా.. సస్పెన్స్, కామెడీ ఎలిమెంట్స్‌తో కూడిన కథతో సినిమా ఉండబోతుందని హింట్ ఇచ్చేస్తుంది. ఇక వేట హాస్యాస్పదంగా మారితే అంటూ పోస్టర్‌లో రాసిన క్యాప్షన్ సినిమాపై ఆసక్తిని పెంచేస్తుంది. వరుణ్ తేజ్ చివరగా మట్కా సినిమాలో నటించగా.. బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. ఎఫ్ 3 తర్వాత సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న వరుణ్ తేజ్ మేర్లపాక సినిమాపై భారీగానే ఆశలు పెట్టుకున్నాడు.



# కుర్రాళ్ల మతిపోగుడుతున్న బాంధవి శ్రీధర్

బాంధవి శ్రీధర్ .. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది 2022లో విడు దలైన "మసూద" అనే తెలుగు సినిమాలో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంలో ఆమె దెయ్యం పట్టిన అమ్మాయి పాత్రలో నటించి, తన నటనా ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమా బాంధవి శ్రీధర్ మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. దాంతో ఆఫర్స్ కూడా క్యూ కట్టాయి. బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా అడుగుపెట్టడానికి ముందు చైల్డ్ ఆర్టిస్ట్‌గా కూడా పనిచేసింది. ఆమె "మిస్టర్ పర్‌ఫెక్ట్", "రభస", "మొగుడు", "రామయ్య వస్తావయ్యా", "మజ్ను" వంటి తెలుగు సినిమాల్లో చిన్న పాత్రల్లో కని పించింది. అయితే, "మసూద" సినిమాతోనే ఆమెకు హీరోయిన్‌గా పెద్ద బ్రేక్ లభించింది. అంతేకాకుండా, బాంధవి శ్రీధర్ అందాల పోటీల్లో కూడా విజయం సాధించింది. ఆమె 2019లో "మిస్ ఇండియా రన్నరప్"గా నిలిచింది, అలాగే "మిస్ ఇండియా ఫ్యాషన్ ఐకాన్ 2019" మరియు "మిస్ ఇండియా మిస్ ఆంధ్రప్రదేశ్ 2019" టైటిల్స్‌ను గెలుచుకుంది. ప్రస్తుతం బాంధవి శ్రీధర్ తెలుగు చిత్ర పరిశ్రమలో మరిన్ని మంచి అవకాశాల కోసం చూస్తోంది. అలాగే సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. తన గ్లామరస్ లుక్స్ తో నెటిజన్స్ ను కట్టిపడేస్తుంది బాంధవి. తాజాగా ఈ చిన్నది కొన్ని అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది. బోల్డ్ అండ్ బ్యూటీ ఫుల్ ఫోటోలను వదిలింది. ఈ ఫోటోలకు కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. త్వరలోనే ఈ బ్యూటీ ఆకట్టుకునే సినిమాతో వస్తుందని ఆమె అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# ఉగ్రవాద కదలికలపై తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : రజనీకాంత్



సముద్రతీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూపర్ స్టార్ రజనీకాంత్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కొత్త వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా దేశంలోకి చొరబడే అవకాశం ఉందని.. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. మన దేశ కీర్తిని దెబ్బతీసేందుకు ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా చొరబడి విధ్వంసం సృష్టిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా 26/11 ముంబై ఉగ్రదాడి ఘటనను రజనీకాంత్ ఉదహరించారు. ఈ దాడి ఘటనలో సుమారు 175 మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. అందువల్ల సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 100 మంది సీఐఎస్ఎఫ్ జవాన్లు పశ్చిమ బెంగాల్ నుంచి కన్యాకుమారి వరకు దాదాపు 7 వేల కిలోమీటర్ల సైకిల్ ప్రచార యాత్ర చేపట్టనున్నారని తెలిపారు. వారు మీ ప్రాంతాలకు వచ్చేటప్పుడు స్వాగతించాలని సూచించారు. కుదిరితే వారితో కొంచెం దూరం వెళ్లి వారికి సహకరించాలని కోరారు

# ఎన్టీఆర్ కొత్త లుక్

జపాన్ లో తెలుగు చిత్రాలకు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంతో ఎన్టీఆర్ జపాన్ లో విశేషమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ను సంపాదించుకున్నాడు. ఆయన నటించిన దేవర చిత్రం ఇప్పుడు జపాన్ లో విడుదల కానుంది. దేవర జపాన్ లో రిలీజవుతున్న నేపథ్యంతో, ప్రమోషన్స్ కోసం ఎన్టీఆర్ ప్రస్తుతం అక్కడే ఉన్నాడు. ప్రస్తుతం అక్కడ దేవర-ఎన్టీఆర్ మేనియా నెలకొంది. ఈ క్రమంలో, ఎన్టీఆర్ కు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి. స్లిమ్ లుక్ తో తారక్ కొత్తగా కనిపిస్తుండడాన్ని ఈ ఫొటోల్లో చూడొచ్చు. మరో విషయం ఏమిటంటే... ఎన్టీఆర్ కు జపాన్ లో అభిమాన సంఘం కూడా ఉంది. దేవర రిలీజ్ నేపథ్యంలో, టోక్యో ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యోషి స్పందించారు. ఎన్టీఆర్ నటనను తాము ఎంతగానో ఇష్టపడతామని వెల్లడించారు. ఆయన సినిమాలు ఎప్పుడూ ఫ్రెష్ గా ఉంటాయని తెలిపారు. దేవర చిత్రం చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని యోషి చెప్పారు.

ఇక, జపాన్ లో ఎన్టీఆర్ హవా చూసి దేవర చిత్రబృందం ఆనందంతో పొంగిపోతోంది. దేవర చిత్రం జపాన్ ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా ఉంటుందని చిత్ర యూనిట్ తెలిపింది. ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలు, ఎమోషనల్ డ్రామా జపాన్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయని యూనిట్ సభ్యులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# ఆమె కూతురితో నటించటానికి కూడా సందేహించను : సల్మాన్‌ఖాన్



బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సికందర్. ఈ సినిమాకు మురుగదాస్ దర్శకత్వం వహించారు. ఇందులో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తుండగా.. కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో కనిపించనుంది. ఈ మూవీ మార్చి 30న ఈద్ పండుగ కానుకగా థియేటర్లలోకి రానుంది. అయితే, ఈ సినిమాలో రష్మిక, సల్మాన్ మధ్య ఏజ్ గ్యాప్‌పై నెట్టింట తీవ్ర విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఏజ్ గ్యాప్ వివాదంపై సల్మాన్ స్పందించారు. ఈ మేరకు విమర్శకులకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 'నాకు, హీరోయిన్ రష్మికకు మధ్య దాదాపు 31 ఏళ్ల వయసు తేడా ఉందని కొందరు అంటున్నారు. ఏజ్ గ్యాప్ విషయంలో రష్మికకు ఎలాంటి ప్రాబ్లమ్ లేదు. ఆమె తండ్రికి కూడా సమస్య లేదు. వాళ్లకే లేని సమస్య మీకు ఎందుకు..? రష్మికకు పెళ్లయ్యాక ఆమె కూతురితో కూడా నటిస్తా. వాళ్లకు లేని ప్రాబ్లమ్స్ మీకెందుకు..?' అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రస్తుతం సల్మాన్ రియాక్షన్ నెట్టింట వైరల్ అవుతోంది. బాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో సికందర్ ఒకటి. కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్, సల్మాన్ ఖాన్ కాంబో ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సత్యరాజ్ విలన్‌గా నటిస్తున్నాడు. రంజాన్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేయగా.. మంచి స్పందన లభించింది.



# ఫుల్ ఎంటర్‌టైనింగ్‌గా సుహాస్ 'ఓ భామా అయ్యో రామ' టీజర్

వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న యంగ్ హీరో సుహాస్ 'ఓ భామా అయ్యో రామ' తో మరో అందమైన ప్రేమకథా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. తాజాగా మేకర్స్ ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌లో ప్రతి ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో నిండిపోయింది. ఇక ఈ ప్రేమకథలో మలయాళ నటి మాళవిక మనోజ్ హీరోయిగా నటిస్తోంది. ఈ సినిమాకు రామ్ గోధల దర్శకత్వం వహిస్తుండగా... వీ ఆర్ట్స్ పతాకంపై హరీశ్ నల్ల నిర్మిస్తున్నారు. మనికందన్ సినిమాటోగ్రఫీ చేయగా, రధన్ బాణీలు అందిస్తున్నారు. అనితా హసనందిని, అలీ, బబ్లూ పృథ్వీ రాజ్, రవీందర్ విజయ్, మొయిన్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ వేసవిలో సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

